


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

గురువారం 29 జనవరి 2026

పేజీలు - 08


## స్వామి ఆశీస్సులతో
# ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**కలిసికట్టుగా ఆలయ అభివృద్ధికి కృషి చేద్దాం**

**ఘనంగా చైర్మన్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం**

**చమర్తికి కృతజ్ఞతలు తెలిపిన నూతన ఆలయ చైర్మన్ తలిశెట్టి రమేష్**

**ఆలయ అభివృద్ధితోపాటు భక్తులకు సేవలందిస్తా**

**ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ తలిశెట్టి రమేష్**

ఆంజనేయస్వామి ఆశీస్సులతో రాజంపేట ప్రజలతోపాటు ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉండాలని, శ్రీరామమూర్తి కి ఎలా అండగా ఉన్నారో రాజంపేట ప్రజలకు కూడా ఆ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని, దేవస్థానం నూతన చైర్మన్ తలిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో గొప్ప పేరు ప్రఖ్యాతలు పొందాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆకాంక్షించారు.

**రాజంపేట,మేజర్‌న్యూస్:** బుధవారం స్థానిక రాజంపేట పట్టణ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు నూతన ఆలయ చైర్మన్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తూ,పవిత్రమైన ఆలయంలో సేవ చేసే అదృష్టం లభించిన పాలకవర్గ సభ్యులు బాగా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని చమర్తి ఆకాంక్షించారు. అదేవిధంగా దేవాలయానికి పరిసర ప్రాంత వాసులు బాగా వస్తారని భక్తులకు ఏలోటూ లేకుండా చూసుకోవాలని,స్వార్థ బుద్ధితో దేవాలయలల్లో పనిచేయకూడదని, అలాంటి వారిని ఆ దేవుడే శిక్షిస్తాడని ఈ సందర్భంగా చమర్తి తెలియజేశారు. పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ, చమర్తి సారథ్యంలో ఆర్యవైశ్యులకు పెద్దపీట వేశారని అభిప్రాయపడ్డారు.

**స్వామి వారి ప్రతిష్ట, ఆలయ అభివృద్ధి లక్ష్యం**

అంతకుముందు నూతన ఆలయ చైర్మన్ తలిశెట్టి రమేష్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ..మిగతా 2పేజీలో

## సెట్టు వేసే వారికి సిట్ గురించి
# ఏం తెలుసు

**రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి**

**పాలు లేకుండా నెయ్యి తయారు దుర్మార్గం**

**అందుకే ప్రజలు ఇచ్చారు పదకొండు**

**పలితం వ్యతిరేకమైన అనుకూలంగా ప్రచారం చెయ్యడం వైసీపీ నైజం**



**రాజంపేట, మేజర్‌న్యూస్:** దేవునిగుడిలోకి వెళ్లేందుకు మనసు ఒప్పక ఇంటి వద్ద సెట్టింగులు వేసుకునేవారికి సీట్ దర్యాప్తు ఏమీ అర్థం అవుతుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు విమర్శించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో మేము ప్రతిపక్షములో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామని, అయితే తిరుమల పై కక్షగట్టి భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఆలోచనలతో ప్రతిపక్షాల ఆరోపణలు కూడా పట్టించుకోకుండా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందని, నాడు మేము చెప్పినట్టుగానే నేడు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు నిజాలని నిగ్గు తేల్చిందన్నారు. సిట్ నివేదికను కూడా సిగ్గు లేకుండా తమకు అనుకూలంగా ఏమీ జరగనట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ తో స్వామి వారి ప్రసాదాలు తయారు చేశారని సిట్ బట్టబయలు చేసిందని, ఇప్పుడు సైకో పార్టీ నేతలు ఏం సమాధానం చెపుతారన్నారు.తిరుమల సెట్ వేసిన వారికి సిట్ దర్యాప్తు ఏమి అర్థం అవుతుందని, మేము ఏ తప్పు చేయలేదు" అని అన్న వైసీపీ నాయకల ముఠా ఇప్పుడు ఏమింటారని, రసాయనాల ద్వారా నెయ్యి తయారు చేసి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారనీ,తల్లి పాలు కూడా కల్తీ చేయగల దుర్మార్గులు నేడు తప్పులేదని బుకాయించడం చూస్తుంటే గొడ్డలి పోటె గుర్తొస్తుందన్నారు.వైసిపి పాలనలో తిరుమల బ్రష్ట ..మిగతా 2పేజీలో

## ఖాజీపేటలో యూరియా బస్తా
# @ రూ.400




**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు అప్పుల భారంతో కుంగిపోతున్న రైతును ఎరువుల దుకాణా దారుల వ్యాపారులు నిలువునా దోచుకుంటున్నారు. ఖాజీపేట పట్టణ కేంద్రంలో యూరియా ఎరువుల విక్రయాల్లో యథేచ్ఛగా అక్రమాలు సాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం యూరియా బస్తా ధర ..మిగతా 2పేజీలో

## పైడికాలువలో చెన్నకేశవ స్వామి
# బ్రహ్మోత్సవాలు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** వార్త 8వ పేజీలో

## దేవుని కడప రథోత్సవ అపచారంపై విచారణకు ఆదేశించిన
# టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** తిరుమల తొలిగడప దేవుని కడపలో జరిగిన బ్రహ్మోత్సవాలలో ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో వివిధ వాహన సేవలలో టీటీడీ అధికారులు చేసినటువంటి అపచారాలపై విచారణ చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వాహన అధికారి కార్యాలయంలోని ముఖ్య ప్రజా సంబంధాల అధికారి తెలిపారు. దేవుని కడప రథంపై ఉన్న సాంప్రదాయ దేవతా ప్రతిమల స్థానంలో ఆలయ సాంప్రదాయేతర కొత్త దేవతా ప్రతిమలను ఏర్పాటు చేయడము, రథోత్సవంలో ముత్యాలశేషయ్య చారిటీకి ఆలయ పెద్ద మర్యాద లేకపోవడం,గుర్రాలు రథసారథి లేని రథంపై దేవదేవుని ఆశీస్సుల కోసం భక్తులకు దర్శనం కల్పించడం లాంటి అపచారాలకు పాలుపడిన టీటీడీ అధికారులపై విచారణ నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.



## 29న వాక్ ఇన్ ఇంటర్వ్యూ

వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగంలో కూచిపూడి నృత్యంలో మహిళా బోధకురాలు నియామకం కోసం గురువారం నాడు మధ్యాహ్నం రెండు గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి. శ్రీనివాస్ తెలిపారు. కూచిపూడి నృత్యంలో డిప్లమా, పీజీ, యూజి ఏదాది బోధన అనుభవం కలిగి ఉండాలి. ఆసక్తి గల విద్యార్థులు బయో డేటా సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు, అలానే సర్టిఫికెట్ల జి రాక్స్ కాపీలతో నేరుగా వాక్.ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.

## సామలూరు సామేలు నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని క్రిస్టియన్ లైన్‌కి చెందిన సామలూరు సామేలు (75 సంవత్సరాలు) మరణించడంతో ఆయన భార్య కమలమ్మ,తమ్ముడు యేసయ్య,అక్క జయమ్మ, చెల్లెలు అన్నమ్మ, మనవడు అఖిల్ రాజ్ లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ ప్రశాంత్ కుమార్ తో కలిసి మృతుని నివాసం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడప ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్లు రాజు తెలిపారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రతి కుటుంబం నేత్రదానం పై అవగాహన కలిగి కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరు మరణించిన 9966500364కి సమాచారం ఇచ్చి ఒక మనిషి మరణా నంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చి మరణించిన తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూపే బృహత్కార్యం నేత్రదానం ఒక్కటే కావున నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సంద ర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

## నేడు పురపాలక సాధారణ సమావేశం

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 29 గురువారం ఉదయం 10:30 గంటలకు మునిసిపల్ ఆఫీస్ లోని కౌన్సిల్ హాల్ నందు సాధారణ సమావేశం నిర్వహిస్తున్నామని మునిసిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజెండా లోని 25 అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని వివరించారు. కావున కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని సూచించారు.

## తిరుమల పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక అగస్త్యేశ్వరాలయం వద్ద వున్న టిటిడి. కళ్యా ణ మండపంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆశీస్సులతో శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 5వ సారి ప్రొద్దుటూరు నుండి తిరుమలకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి పాదయాత్రను జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి గతంలో 4 సార్లు తిరుమలకు పాదయాత్ర చేపట్టారని, అదే విధంగా ఈ సంవత్సరం కూడా చేపట్టడం అభినందనీయమన్నారు. శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి మాట్లాడుతూ సర్వేజనా సుఖినో భవంతుని కోరు కుంటూ ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, కౌన్సిలర్లు వంగనూరు మురళీ ధర్ రెడ్డి, జిలానీ, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాజుపాలెం మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర రెడ్డి, నాయకులు నంద్యాల ఆనంద భార్గవ రెడ్డి, నంద్యాల హరినాథరెడ్డి, గంజికుంట అంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, శ్రీ వారి భక్తులు పాల్గొన్నారు.

# ఆంజనేయుని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి







బాధ్యతలు అప్పగించిన చమర్తి జగన్ మోహన్ రాజు కి కృతజ్ఞతలు తెలుపుతూ అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠ తో పాటు ,భక్తులకు మెరుగైన సేవలు అంది స్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. అనంతరం చమర్తి జగన్ మోహన్ రాజు ని నూతన ఆలయ చైర్మన్ తలిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## ఖాజీపేటలో యూరియా బస్తా @ రూ 400

(మొదటి పేజీ తరువాయి)

కేవలం రూ. 267లు మాత్రమే ఉండాలి. కానీ, ఖాజీపేటలోని కొందరు వ్యాపారులు ఒక్కో బస్తాపై దాదాపు రూ.130 నుంచి రూ.150 వరకు అద నంగా వసూలు చేస్తున్నారు. అంటే ఒక్కో బస్తాను రూ.400లకు విక్రయిస్తూ రైతుల రక్తాన్ని పీలుస్తున్నారు. ఈ దోపిడీపై స్థానిక వ్యవసాయ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా, వారు పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మా కళ్లముందే దోపిడీ జరుగుతుంటే అధికారులు మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటి?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే వ్యాపారులు బరితెగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.?తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఖాజీపేటలోని ఎరువుల దుకాణాలపై తనిఖీలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారుల లైసెన్సులను రద్దు చేసి, వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన బాట పడతామని బాధితులు హెచ్చరిస్తున్నారు.

## సెట్టు వేసే వారికి సిట్ గురించి ఏం తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

పట్టించేందుకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని,క్రిస్టియన్ పద్ధతులు పాటించే వైవి సుబ్బారెడ్డిని చైర్మన్గా పెట్టి పవిత్ర తిరుమలలో హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా వ్యవహరించారని, వెంకటేశ్వరుని ఆగ్రహం ఎలా ఉంటుందో 24 ఎన్నికల్లో చూశారని, 29 ఎన్నికల్లో కూడా కలియుగ దైవం ఆగ్రహం ఎలా ఉంటుందో బులుగు పార్టీకి తెలిసి వస్తుందన్నారు. దేవుడు సొమ్ము కాజేసే గజదొంగలకు దేవుని మహిమ, భక్తుల మనోభావాలు ఏం గుర్తొస్తాయని, సిట్ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాలపై వైసిపి చేస్తున్న ప్రచారాలు చూస్తుంటే బాబాయి గొడ్డలి పోటు వ్యవహారం గుర్తొస్తుందన్నారు. లడ్డు వ్యవహారంలో చేసిన తప్పుకు భవిష్యత్తులో భారీ మూల్యం తప్పదని, సెట్టింగుల రాజా సిట్ దెబ్బతో అందరి జాతకాలు మారిపోతాయని గుర్తుపెట్టుకోవాలని, రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల మండల పరిధిలోని బెస్తవారిపల్లె గ్రామ సమీపంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బాలుర విభాగం 2026 27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి జూనియర్ ఇంటర్ ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 7 8 9 10 తరగతిలో ఉన్న ఖాళీల కొరకు అర్హులైన బాలురు దరఖాస్తులు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. దరఖాస్తులు స్వీకరణ 20-1-2026 నుంచి 19-0-2026 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందన్నారు. పూర్తి వివరాలకు 9704550134 ను సంప్రదించాలన్నారు

## యువత మాదకద్రవ్యాలు మరియు మొబైల్ లకు దూరంగా ఉండాలి



మైదుకూరు మేజర్‌న్యూస్: నిఘమా ఫౌండేషన్ వారి సహకారంతో పరివర్తన కార్యక్రమంలో భాగంగా అమ్మ సేవా సమితి మరియు మీకోసం రూరల్ డెవలప్మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వెంకటరాముడు జూనియర్ కళాశాల మైదుకూరు నందు మాదకద్రవ్యాలు మరియు మొబైల్ వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగేపాటి వెంకటరమణయ్య మాట్లాడుతూ సరదాగా అలవాటు చేసుకున్న మత్తు మరియు మొబైల్ వలన చివరికి వ్యసనంగా మార్చుకొని వారు సాధించాల్సిన లక్ష్యాలను, బంగారు భవిష్యత్తును మరచి వారి జీవితా లను, కుటుంబ భవిష్యత్తును కూడా నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు చలమ య్య మాదకద్రవ్యాలు మరియు మొబైల్ వలన కలిగే అనర్థాలను పాటల రూ పంలో పాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటరాముడు విద్యాసంస్థల కరస్పాండెంట్ వెంకటరాముడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుమలేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఇగనైటెడ్ మైండ్స్ ఆర్గ నైజేషన్ చైర్మన్ పెనుబాడి చరణ్, వాగ్దాదం శివశంకర్‌లు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన శ్రీనివాసరెడ్డి



కడప రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిని టిడిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మర్యాదపూ ర్వకంగా కలిసి నగరం లోని పురాతన దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మౌలిక వసతుల కల్పన పై చర్చించారు. ప్రధాన ఆలయాల స్థితిగతులు, వాటి పునరుద్ధరణకు అవసర మైన నిధులు, అభివృద్ధి పనుల గురించి మంత్రికి సవివరంగా వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఆలయాల్లో సౌకర్యాలను మెరుగుపరచాలని, ఆలయ ప్రాగణాల ఆధునీకరణకు సహకరించాలని కోరారు.

# విజయభారతి పాఠశాల అవలంభిస్తున్న విధానాలు అద్వితీయం

## - స్వచ్ఛ భారత్ అవార్డు రావడమే ఇందుకు నిదర్శనం - టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి ప్రశంసలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలో గల విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అవలంబిస్తున్న విధానాలు ఆదర్శనీయమని టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డితోపాటు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛభారత్ అవార్డుకు పాఠశాల ఎంపిక రావడం శుభపరిణామమన్నారు.ఈ అవార్డును పాఠశాల ప్రిన్సిపాల్ నిశ్చిత సేతుకు ప్రదానం చేయగా విద్యార్థులు కరతాలధ్వనులతో ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చల్లపల్లె నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని విజయభారతి పాఠశాల పరిశుభ్రతకు ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి స్వచ్ఛభారత్ అవార్డుకి ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.ముమ్ముందు పాఠశాల మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రిన్సిపాల్ నిశ్చిత సేతు మాట్లాడుతూ ఈ దినం మనమంతా ఎంతో గర్వించదగ్గ రోజు అన్నారు.స్వచ్ఛభారత్ అవార్డు సాధించడం వెనుక ఉపాధ్యాయులు,విద్యార్థుల కృషి ఎంతో ఉందన్నారు.ఈ అవార్డుకు ఎంపికైన వేళ టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి,బిజెపి సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డిలు పాఠశాలకు విచ్చేయడం పండుగ వాతావరణం నెలకొందన్నారు.ఇదే స్ఫూర్తితో పాఠశాల మరిన్ని గొప్ప విజయాలు సాధించే విధంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.చివరగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ ఎంతో బిజీగా ఉన్నప్పటికీ టిటిడి బోర్డు మెంబర్ తమ ఆహ్వానం మేరకు పాఠశాలకు విచ్చేయడం ఆనందంగా ఉందన్నారు.అదేవిధంగా స్వచ్ఛభారత్ అవార్డు తమ పాఠశాల కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయంగా ఆయన అభివర్ణించారు.వచ్చే ఏడాది దేశరాజధాని ఢిల్లీలో జరిగే స్వచ్ఛభారత్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డు అందుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అజ్మతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గాయిని భూదేవికి ప్రతిష్టాత్మక ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : సంకల్ప సేవా సమితి ఆధ్వర్యంలో తిరుపతిలోని ఇంటర్నేసనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన ఉత్తమ విద్యార్థి అభినందన సభ మరియు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు ప్రదానం కార్యక్రమం నిర్వహించారు.సంకల్ప సేవా సమితి అధ్యక్షులు నారపరెడ్డి రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా తన గానంతో అనేక ప్రపంచ తెలుగు మహాసభలల్లో గానం వినిపించిన మదనపల్లి రూరల్ మండలం అంకిశెట్టిపల్లెకు చెందిన ఊటుకూరు భూదేవికి చిత్తూరు జిల్లా జిల్లా డిప్యూటీ సీఈఓ వెంకటనారాయణ,డిఈఓ కుమార్ల చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా భూదేవి మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు దక్కడానికి సహకరించిన సంకల్ప సేవా సమితి అధ్యక్షులు నారపరెడ్డి రాజారెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు.ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని,భవిష్యత్తులో పాటలు ద్వారా నా గానాన్ని మరింత విస్తృతం చేసి మదనపల్లె కీర్తి ప్రతిష్టలు పెంచుతానని ఆమె స్పష్టం చేశారు.

# టిటిడి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ జేఈవోగా ఎ.శరత్ ఐఏఎస్

## - శుభాకాంక్షలు తెలిపిన టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ నాయక్



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి పరిపాలన భవనంలో తిరుమల తిరుపతి దేవస్థానం హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ జేఈవోగా ఎ.శరత్ ఐఏఎస్ మంగళవారం గంటలకు పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మరియు ఏవిఎస్,ఏపీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బుక్కే మనోహర్ నాయక్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మనోహర్ నాయక్ మాట్లాడుతూ శరత్ ఎంతో సమర్ధవంతమైన ఐఏఎస్ అధికారి అని,రాష్ట్ర ప్రభుత్వం టిటిడి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ జేఈవోగా నియమించడం శుభసూచకమన్నారు.కలియుగ దైవం శ్రీవారి సన్నిధిలో విధులు నిర్వహించడం ద్వారా టిటిడి అభివృద్ధికి శరత్ బాటలు వేస్తారని ఆయన కొనియాడారు.ఆయనను కలుసుకోవడం తనకు ఎప్పుడు ప్రత్యేకమేనని,శ్రీవారి ఆశీస్సులతో ఆయన భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# పుల్లంపేటలో పారిశుద్ధ్య శుభ్రతా కార్యక్రమం



పుల్లంపేట మేజర్ న్యూస్ : పుల్లంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి మరియు కార్యదర్శి కరుణ శ్రీ ఆధ్వర్యంలో గ్రామంలో విశేష పారిశుద్ధ్య శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కోటర్స్ సమీపంలో పాత హాస్పిటల్ ప్రాంతం, పోలీస్ పెట్రోల్ బంక్ ఎదురు, ఎంపీయూపీ పాఠశాల సమీపంలో పేరుకుపోయిన చెత్త దిబ్బలను జెసిబి మరియు ట్రాక్టర్ల సహాయంతో తొలగించడం జరిగింది. చెత్త దిబ్బలు తొలగించిన ప్రదేశాల్లో మరలా చెత్త వేయకూడదని హెచ్చరిస్తూ, ఉల్లంఘించినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పంచాయతీ కార్యదర్శి కరుణ శ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, నరసింహ, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్



కేవి పల్లి మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం, కె.వి పల్లి మండలం గ్యారంపల్లి వానగుండు వద్ద 5 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్ కె.వి.పల్లి మండలం గ్యారంపల్లి పంచాయతీ పరిధిలోని వానగుండు వద్ద పేకాట ఆడుతున్న ఐదు మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిలో ఆరు ద్విచక్ర వాహనాలు, 7 సెల్‌ఫోన్లు, రూ.62,762 నగదును స్వాధీనపరచుకున్నట్లు కె.వి.పల్లి సబ్ఇన్స్పెక్టర్ వెంకట శివకుమార్ తెలిపారు. వీరిపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

## ఉత్తమ సేవలతోనే వారికి సమాజంలో గుర్తింపు

## డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : సమాజ నిర్మాతలు ఉపాధ్యాయు లేనని, విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సంబేపల్లి మండలం మోటకట్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని బీఎస్ పద్మావతికి జాతీయ ఉత్తమ విద్యావేత్త పురస్కారం దక్కిన సందర్భంగా బుధవారం ఉదయం పాఠశాలలో ఆమెకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని దానిని సక్రమంగా నిర్వర్తించి నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ మాట్లాడుతూ బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన వారికి ఈ పురస్కారాలను అందజేయడం జరుగుతూ ఉందన్నారు. అందులో భాగంగా ఆంగ్ల ఉపాధ్యాయినిగా శ్రీమతి పద్మావతి అందించిన సేవలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అహర్నిశలు కృషి చేయడం వల్ల ఈ అవార్డుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. అవార్డుతో పాటు 51 వేల రూపాయలను నగదు బహుమతిగా పొందడం గొప్ప విషయమన్నారు.అనంతరం అతిధులతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల బృందం దుశ్శాలవులతో, పూలమాలలతో జ్ఞాపికలను ఇచ్చి బిఎస్ పద్మావతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ఓబుల్ రెడ్డి, నిర్మల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిటీయం మండలంలో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షుడి ఎన్నిక...



పెద్ద తిప్పసముద్రం మేజర్‌న్యూస్ : పెద్ద తిప్ప సముద్రం మండలం మల్లెల గ్రామపంచాయతీలో గ్రామ కమిటీ మరియు అనుబంధ విభాగాలు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైయస్ఆర్సీపీ నాయకులు. కార్యకర్తలు అదేవిధంగా ఆ గ్రామ పెద్దల సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఉప్పర వాండ్ల పల్లి కు చెందిన రామచంద్రారెడ్డిని గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి. మహమ్మద్. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున. జడ్పిటిసి ఉంగరాల శివన్న. మల్లెల పంచాయితీకి చెందిన ఏకేఆర్ కృష్ణారెడ్డి. వెంకట. జెసిబి కృష్ణారెడ్డి. పిటిఎం మండల పరిశీలకులు కోటిరెడ్డి మాధవ రెడ్డి. మరియు జెడ్పిటిసి ఉంగరాల శివన్న ఎంపీపీ మహమ్మద్. మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున. మరియు బూత్ కమిటీ అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి. వైఎస్ఆర్సిపి యువ నాయకులు చరణ్. ఫుజల్.చలిమావిడి మధు. కటికపల్లి నారాయణస్వామి రెడ్డి. పులికల్లు ఉత్తన్న. తదితరులు మరియు మల్లెల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు. అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భాకరాపేటలో శ్రీశ్రీశ్రీ సద్గురు కాశి నాయన స్వామి ఊరేగింపు



సిద్ధవటం మేజర్ న్యూస్ : కడప జిల్లా సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ శివుని పల్లె గ్రామ సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ సద్గురు కాశి నాయన స్వామి ఆరాధన ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం భాకరాపేట గ్రామంలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు స్వామి వారి ఉత్సవ విగ్రహం ట్రాక్టర్ ద్వారా వీధులలో తిరుగుతూ స్వామివారికి గ్రామస్తులు కాయ కర్పూరం సమర్పించి స్వామివారి ముక్కు తీర్చుకున్నారు

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



**పులివెందుల, మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా పరిషత్ హై స్కూల్, నల్లపురెడ్డి పల్లి విద్యార్థిని ఎంపిక అయినారు. గత నెల ప్రకాశం జిల్లా సింగరాయ కొండ లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో మంచి ప్రతిభ కనపరిచిన ఈ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని వీ. గీత జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.ఎంపికైన వీరు ఈ ఫిబ్రవరి 1 నుండి 5 తేది వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రము బిలాస్పూర్ జిల్లా లోని ఘుమార్విన్ లో జరిగే జాతీయ స్థాయి బాలికల అండర్–19 హ్యాండ్ బాల్ స్కూల్ గేమ్స్ లో పాల్గొంటారు.వీరు ఎంపిక అయినందుకు ఈ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిచంద్రా రెడ్డి మరియు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇచ్చిన బాధ్యతకు న్యాయం చేస్తా

**వైయస్ఆర్సీపీ బలోపేతమే నా లక్ష్యం**

**జిల్లా వైసిపి అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి**



**కమలాపురం, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ నాయకుడు లక్ష్మీనారాయణ రెడ్డి కడపలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా పార్టీ అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా, పూల బుకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను గౌరవంగా భావిస్తున్నానని, ఈ పదవికి వన్నె తీసుకొచ్చే విధంగా పనిచేస్తానన్నారు, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతమే నా ప్రధాన లక్ష్యం అన్నారు, తన రాజకీయ ప్రస్థానానికి నిరంతరం మార్గదర్శకత్వం అందిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి ఇంచార్జ్ నరేన్ రామానుజుల రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో ఉంటూ, ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు, ఆయనతోపాటు ప్రసాద్ రెడ్డి బాలయ్య యాదవ్‌లు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం మున్సిపల్ కమిషనర్‌కు విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ వినతి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం అనుమతి ఇవ్వాలంటూ విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ శేషఫణిని కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం ఓ వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిన ధీరుడు ఛత్రపతి శివాజీ మహరాజు అని అన్నారు.ఇలాంటి మహనీయుల విగ్రహాలను చూసి వారిని స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. మత సామరస్యాలకు అతీతంగా భారతీయులనంతా ఒకే తాటికి తెచ్చిన వీరుడు శివాజి అని, తన రాజ్యం, రాజ్య ప్రజలకోసం నిరంతరం పాటుపడ్డ నాయకుడని, నీతికి న్యాయానికి కట్టుబడి ఉన్న సేవకుడని, ఎంతటి త్యాగానికైనా వెనుకాడని ధీరుడని అన్నారు. అమ్మ మాట జవదాటని వీరుడు తాను నమ్మిన సిద్ధాంతాలే తనను భారతీయులందరు కీర్తించేలా చేసాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, కౌన్సిలర్ ఎరికల రెడ్డి ,ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్, రామ్మోహన్ రెడ్డి, సుదర్శన్, మల్లు నాగార్జున రెడ్డి, బాలనాగిరెడ్డి, రాజు, మహేష్ రెడ్డి, వెంకటేష్, ఓబయ్య, శివ, హరీష్, రాము, ప్రతాప్ రెడ్డిలతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో యువత పాత్ర విశేషం

**వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమంలో పాల్గొన్న ట్రిపుల్ ఐటీ విద్యార్థులు వీరి పట్ల డైరెక్టర్ అభినందనలు**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దేశాభివృద్ధిలో యువత పాత్ర విశేషమైందని, అందుకు అనుగుణంగా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ వేదికపై పాల్గొనడం అభినందనీయమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. బుధవారం ఇటీవల జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థుల పట్ల డైరెక్టర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ వేదికల్లో ట్రిపుల్ ఐటీ నుంచి దాదాపు 10 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే దేశ అభివృద్ధికి సంబంధించి విభిన్న అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. విద్యార్థులు సంకీర్తన రెడ్డి, సత్య మహేంద్ర, దస్తగిరి బాషా, ధనుంజయ, మానస, ఈశ్వర్ రెడ్డి, కాంబగిరి స్వామి, నాగ జ్యోతి, సైనాథ్ రెడ్డి, ఇర్ఫాన్‌లు వివిధ అంశాలపై ప్రస్తావించారు. ఈ కార్యక్రమాల ద్వారా పాల్గొన్న విద్యార్థులకు నాయకత్వ నైపుణ్యాలు, ఆత్మ విశ్వాసం, దేశ నిర్మాణంలో యువత పాత్రపై స్పష్టమైన అవగాహన లభిస్తుందన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వే ఆకస్మిక తనిఖీ

**రైతులతో ముఖాముఖి జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్**



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** పెండ్లిమర్రి మండల పరిధిలోని సాగుచేసిన పంటలను డిజిటల్ క్రాప్ సర్వే ఏ రకంగా జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ బి.చంద్రనాయక్ క్షేత్రస్థాయిలో వెల్లటూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి చర్చించి వివరాలను అడిగి తెలుసుకున్నాడు. ఈ పర్యటనలో భాగంగా ప్రభుత్వం రైతుకు స్వయంగా వేసిన పంట వివరాలను నిర్ధారించుకుని సరిచూసుకునే అవకాశం కల్పించిందని, అంతేకాక రైతుకు తన యొక్క పంట మరియు భూమి వివరాలు మూడు మెసేజ్లు రూపంలో తన మొబైల్ నెంబర్‌కు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ వ్యవసాయ సహాయకులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు పొలంలో పంటలు కచ్చితంగా నమోదు చేయాలని, అంతేగాక ఫాలోఅండ్స్, అన్ని రకాల వ్యవసాయ భూములను ఈక్రాప్ యాప్ నందు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.అరవింద నాయక్, టెక్నికల్ ఏవో గోవర్ధన్, విఏఏ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలకు ఉపాధ్యాయులు సిద్ధం కావాలి

**ఎస్టీయు శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య**



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆర్థిక పరమైన హామీలు నెరవేర్చకపోతే ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నారని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య తెలిపారు. స్థానిక ఎమ్మార్సి భవనం నందు ఉద్యమ కార్యాచరణ దశలవారీ ప్రణాళిక కరపత్రాన్ని ఎస్టీయు నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు రావలసిన 32 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు పిఆర్సీ కమిటీనీ వెంటనే ఏర్పాటు చేసి,30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయుల పీఎఫ్, ఏపిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్లు త్వరగా చెల్లించాలని కోరారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వారి మద్దతుతో, ఎస్టీయు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేస్తామని,భవిష్యత్తులో ఏమి జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ నాయకులు రమణయ్య,కిరణ్ కుమార్ ,ఈశ్వరయ్య, హజరత్ రెడ్డి,నరసింహ రాజు, విజయుడు, మీర్‌సాబ్,నాగరాజ కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగం సాధించినందుకు గర్వపడాలి



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: ప్రజలకు నేరుగా సేవ చేసే ఉద్యోగం సాధించినందుకు గర్వపడాలని ట్రైనీ కానిస్టేబుళ్లను ఉద్దేశించి ఎస్?పి నచిక్త?త్ విశ్వనాథ్ అన్నారు. బుధవారం నగర శివార్లలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని ఎస్?పి సందర్శించారు. శిక్షణ పొందుతున్న అనంతపురం జిల్లాకు చెందిన ట్రైనీ కానిస్టేబుళ్లతో మమేకమై, శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు శిక్షణ కేంద్రంలోని వసతి, మెస్? గురించి శిక్షణార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇన్డోర్, అవుట్ డోర్ లలో ఎలాంటి శిక్షణ పొందుతున్నారో పరిశీలించారు. శిక్షణలో ప్రతీ ఒక్కరూ ఫిజికల్? ఫిట్నెస్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. అందరితో కలిసి భిన్న వాతావరణం, విభిన్నమైన ప్రాంతాల్లో శిక్షణ పొందడం వల్ల ఎవరితో ఏవిధంగా మెలగాలో తెలియడంతోపాటు, ప్రతీ ఒక్కరు శారీరకంగా, మానసికంగా మెరుగవుతారన్నారు. సమాజంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులనే ఆశ్రయిస్తున్నారంటే ప్రజలు పోలీసు యూనిఫాంకు ఇస్తున్న విలువను అర్థం చేసుకోవాలన్నారు. శిక్షణ నుండే ప్రతీ ఒక్కరూ భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. పోలీసు విధులను స్మార్ట్‌గా నిర్వహించాలని, శిక్షణను ఇష్టంతో పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిటిసి డిఎస్పి అబ్దుల్ కరీం,గారు, డి.టి.సి ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు డిఏపి ఫాస్ఫేట్ యూరియా అధిక ధరలకు అమ్ముతే లైసెన్సు రద్దు చేస్తాం - వ్యవసాయ అధికారి

**కలసపాడు ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారుల తనిఖీలు**

నేటి సూర్య దినపత్రిక ఎఫెక్ట్

**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ఎరువుల దుకాణాలను అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమములో సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి, సంయుక్త సంచాలకులు సంచాలకులు డాక్టర్ టి వి సుధాకర్ మాట్లాడుతు కలసపాడు మండలంలోని ఎరువుల దుకాణాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధర 266.50 రూపాయలకు మాత్రమే రైతుకు అమ్మలని చెప్పడం జరిగింది ఎవరైన అధికధరలకు అమ్ముతు న్నారని మా దృష్టికి వస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని తెలియ జేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమములో కలసపాడు మండల వ్యవసాయ అధికారి మరియు పోరుమామిళ్ళ వ్యవసాయ అధికారి మరియు ఏ.డీ.ఏ దగ్గర ఉండి రైతులకు యూరియా పంపిణి చెయ్యడం జరిగింది.ఇక మీదట ఇలాంటి విధానాన్ని అనుసరించి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారి లైసెన్సులు కూడా రద్దు చేసేందుకు వెనుకాడేది లేదని ఆయన హెచ్చరించారు. రైతాంగ ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ విధి



విధానాలకు అడ్డంకులు సృష్టిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసు కోవడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు.నేటి సూర్య దినపత్రిక ప్రతి నిదులకు పత్రిక యాజమాన్యానికి రైతులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

## శ్రీ కామాక్షి అమ్మవారి ప్రధమ వార్షికోత్సవం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కనుములోపల్లె గ్రామ సమీపాన నిర్మించిన కామాక్షి అమ్మవారి గుడి , ప్రధమ వార్షికోత్సవం, జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు వారు మాట్లాడుతూ ఉదయం పూజా కార్యక్రమాలు,గోపూజ, కంకణ ధారణ , గణపతి పూజ, పుణ్యహావచనం, దీక్ష దారుణ, హోమం, మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అమ్మవారి దర్శనం, అమ్మవారి దర్శనము వచ్చిన భక్తులు అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి అమ్మవారి ముక్కులు తీర్చుకున్నారు దర్శనం కు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం వంటి కార్యక్రమాలు నిర్వహించి ఎంతో ఘనంగా కామాక్షి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం జరుపుకున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూజారులు , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అవార్డు గ్రహీత ఇంచార్జ్ తహశీల్దార్ శివకుమార్ కు మీడియా మిత్రుల ఘన సన్మానం

**పీలేరు మేజర్‌న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మదనపల్లి జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా పీలేరు ఇంచార్జి తహశీల్దార్ శివకుమార్ ఉత్తమ అవార్డు అందించారు. డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేస్తూ ఇంచార్జ్ తహశీల్దార్ గా పదోన్నతి పై పీలేరు ఇంచార్జితహశీల్దార్ గా ఎనిమిది నెలల కాలం నుండి విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వ అధికారుల సిఫారసు మేరకు ఆయన కలెక్టర్ నిశాంత్ కుమార్ చేత ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఆయన సేవలను గుర్తించి పీలేరు ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రుల ఆధ్వర్యంలో ఆయనకు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తహశీల్దార్ శివకుమార్ మాట్లాడుతూ తమ పరిధిలో ప్రజలకు ఏ సమస్య ఉన్న పరిష్కార మార్గం చూపుతానని దీంతో నాకు మరింత బాధ్యత పెరిగిందని, తక్కువ కాలంలోనే ఉత్తమ సేవలు అందించిన నాకు అవార్డు అందుకోవడం అభినంద నీయమని అన్నారు పీలేరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ సూర్య దినపత్రిక హఫీజ్, వార్త ఇంచార్జ్ నాగరాజా, టీవీ5 రిపోర్టర్ మస్తాన్, సాక్షి రామాంజులు, ఈనాడు సురేంద్ర, లోకల్ ఛానల్ వి. మయూర్ నాథ్, టెన్ టీవీ తులసి, బిగ్ టీవీ రవి, రిపోర్టర్ లోకనాథ్, ఎస్సీ సంఘం నాయకులు సుభాష్, ఆనంద్ స్వామి, సుబ్రమణ్యం, ప్రభాకర, కాకులారం పల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణ, మూర్తి, మొహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సామాజిక సేవా పురస్కారం--2026 అందుకున్న వరప్రసాద్



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు అనుపల్లి పుల్లయ్య తనయుడు అనుపల్లి వరప్రసాద్ కి ప్రతిష్టాత్మక గురు రత్న టీచర్స్ అవార్డ్స్--2026 , ఉత్తమ సామాజిక సేవా పురస్కారం లభించింది. ఈ అవార్డును డా. జె. రామచంద్రన్ మారిటైమ్ ఫౌండేషన్ మరియు ఏఎమ్?ఈటీ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో చెన్నై నందు ప్రదానం చేశారు. విద్యతో పాటు సామాజిక బాధ్యత, సమాజ అభివృద్ధి రంగాల్లో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను గౌరవించేందుకు నిర్వహించబడింది. కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. వరప్రసాద్ కి లభించిన ఈ గౌరవం విద్యారంగంలో సేవాభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రేరణగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## క్రైస్తవుల శ్రేయస్సు,అభ్యున్నతికై అంకితభావంతో పనిచేస్తా

### - యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ జాన్ బాబు స్పష్టం - క్రైస్తవ సంఘాల ప్రతినిధులు,చర్చి పాస్టర్లచే ఘనసన్మానం





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో జిల్లా యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాసి జాన్ బాబును కలిసిన జిల్లాలోని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు,చర్చి పాస్టర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను,సమాధుల తోటలకు స్థలాల కేటాయింపు,క్రైస్తవ సంఘాల ప్రతినిధులు,చర్చి పాస్టర్లుఅర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,చర్చి పాస్టర్లకు గౌరవ వేతనాలు అందక పోవడం వంటి సమస్యలను జిల్లా అధ్యక్షులు దృష్టికి పలువురు తీసుకురావడం జరిగింది. దీనిపై జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు స్పందిస్తూ జిల్లాలోని నియోజక వర్గాల శాసనసభ్యులను కలసి క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని,అదేవిధంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు,పాస్టర్లకు గౌరవ వేతనాలు,క్రైస్తవ సమాధుల తోటకు స్థలాలు కేటాయింపుకు సంబంధించి ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేల ద్వారా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లి అర్హులైన వారికి న్యాయం జరిగే విధంగా చూడటంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గట్టి ప్రయత్నం చేస్తామన్నారు. క్రిస్టియన్లు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వీలుగా మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి సబ్సిడీ రుణాలు అందించడం,నూతన చర్చిల నిర్మాణాలకు అనుమతులతో పాటు ఇతర సమస్యలను ప్రభుత్వం,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. అన్నమయ్య జిల్లాలోని ఐదు నియోజకవర్గాల శాసనసభ్యులను కలుసుకుని తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని చర్చిల పాస్టర్లు,పీలేరు క్రైస్ట్ చర్చి పాస్టర్ ధనరాజు,సదుం పాస్టర్ జాన్సన్,చౌడేపల్లి పాస్టర్ తిమోతి,పుంగనూరు పాస్టర్ జో ప్రసాద్,రాయచోటి సామేలు,కలకడ సుధాకర్,గాలివీడు ఫస్ట్ డేవిడ్ రాజు,కలికిరి పాస్టర్ జోసెఫ్,వాయల్పాడు పాస్టర్ రవికుమార్ తోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన చర్చిపాస్టర్లు బోనాసి జాన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## మిట్స్ యూనివర్శిటీతో రాంపెక్స్ టెక్నాలజీస్ అవగాహన ఒప్పందం



**కురబల కోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగాల వారు పరిశ్రమ – అకాడమియా సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు చెన్నైకి చెందిన రాంపెక్స్ టెక్నాలజీస్‌తో అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ)పై బుధవారం సంతకాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండర్ అండ్ సిఈఓ ప్రదీప్ పళనిసామి మరియు డైరెక్టర్ కే.ఎస్ ప్రశాంత్,రాంపెక్స్ టెక్నాలజీస్?,చెన్నై హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ పళనిసామి మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక ప్రపంచంలో సైబర్ సెక్యూరిటీ ద్వారా డిజిటల్ భద్రత,నెట్‌వర్క్ రక్షణ,డేటా సురక్షిత నిర్వహణ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ ఎం.ఓ.యూ ద్వారా విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత ఇంటర్న్‌షిప్‌లు,ప్లేస్‌మెంట్ శిక్షణ,ఉద్యోగ అవకాశాలు అందించడంతోపాటు నూతన టెక్నాలిజీలు అయిన జావా,క్లౌడ్ కంప్యూటింగ్,కృత్రిమ మేథస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. అధునాతన సాంకేతికత మరియు అప్లికేషన్ డెవలప్‌మెంట్ ద్వారా రియల్ టైమ్ లెర్నింగ్ అవకాశాలు కల్పించి విద్యార్థుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామనాథన్,విభాగాధిపతులు డాక్టర్ ఎస్.వి.ఎస్ గంగాదేవి,డాక్టర్ ఎస్.కుసుమ,అసిస్టెంట్ డైరెక్టర్ – ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎం బాలాజీ,ప్లేస్‌మెంట్ కో – ఆర్డినేటర్లు డాక్టర్ సచ్చికంఠ దాష్ మరియు టి.బాలాజీతోపాటు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బద్వేల్ హైస్కూల్లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు..!





బద్వేల్ మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్), బద్వేల్ నందు భారత ప్రభుత్వ ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశంలోని భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాల మధ్య పరస్పర అవగాహన పెంపొందించి భిన్నత్వంలో ఏకత్వం భావనను బలపరచడం ప్రధాన లక్ష్యం. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి రెండు రెండు రాష్ట్రాలను ఒక జతగా ఏర్పాటు చేసి ఆ రెండు రాష్ట్రాల మధ్య సంస్కృతి, సాంప్రదాయం, ఆహారపు అలవాట్లు, కట్టుబాట్లు, ఫుడ్ ఐటమ్స్, నృత్య కళలు మొదలగు అంశాలను ఒకరితో ఒకరికి అవగాహన పరుస్తూ ఒకరినొకరు గౌరవించుకునే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పంజాబ్ రాష్ట్రం యొక్క చరిత్ర, సంస్కృతి, ఆహారపు అలవాట్లు, పండుగలు మరియు పర్యాటక ప్రదేశాల గురించి సమగ్రంగా వివరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పంజాబ్--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు జతగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. “పంజాబ్” అనే పదం “ఐదు నదుల నేల” అనే అర్థాన్ని సూచిస్తుందని, సట్లేజ్, బియాస్, రవి, చెనాబ్, జీలమ్ నదులు ఈ ప్రాంతాన్ని సుసంపన్నం చేశాయని తెలియజేశారు. అధిక వ్యవసాయోత్పత్తి కారణంగా పంజాబ్‌ను భారతదేశపు “అన్నపూర్ణ భాండారం”గా పిలుస్తారని వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి.

పంజాబ్ సంస్కృతిలో భాగంగా సర్సోం దా సాగ్, మక్కీ ది రోటి, లస్సీ వంటి వంటకాలు, సల్వార్ కమీజ్, కుర్తా పజామా వంటి సంప్రదాయ దుస్తులు, భాంగ్రా, గిద్దా నృత్యాలు, అలాగే బైసాఖీ, లోహ్రీ, గురుపురబ్ పండుగల ప్రాధాన్యతను విద్యార్థులు వివరించారు. పర్యాటక ప్రదేశాలుగా స్వర్ణ మందిరం (అమృతసర్), జలియన్‌వాలా బాగ్, వాఘా సరిహద్దు, ఆనంద్?పూర్ సాహిబ్, కపూర్తల షీష్ మహల్ వంటి ప్రసిద్ధ ప్రాంతాలను పరిచయం చేశారు.

ఈ కార్యక్రమం విద్యార్థుల్లో జాతీయ ఐక్యత, సాంస్కృతిక గౌరవ భావం మరియు దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి. భారతి, ఉపాధ్యాయులు ఎస్. అనిషా బేగం, ఆర్డర్, కె. శ్రీనివాసులు, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
గురువారం
29 జనవరి 2026

# వైఎస్ భారతి రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందుతున్న మహిళలు

### 2 నుంచి జరిగే మలి విడత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం




కడప టౌన్, మేజర్ న్యూస్: ఇందిరా మహిళా మండలి అధ్యక్షురాలు వైఎస్ భారతి రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్,మగ్గం వర్క్ బ్యూటీషియన్ కోర్స్ లలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు.తొలి విడతలో ప్రస్తుతం 40 మంది మహిళలు శిక్షణ పొందుతున్నారు.ఇందిరా మహిళా మండలి అధ్యక్షురాలు వైఎస్ భారతి రెడ్డి,కార్యదర్శి కె. రాజేశ్వరమ్మ ల ఆదేశాల మేరకు సంఘం సభ్యురాలు,శిక్షణ పర్యవేక్షకురాలు, ఎల్.సరస్వతమ్మ బుధవారం ఉచిత శిక్షణను పరిశీలించారు.నగరంలోని పుట్లంపల్లి,రిమ్స్ రోడ్డులో ఉన్న ఇందిరా మహిళా మండలి ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరా మహిళా మండలి ద్వారా వేలాది మంది మహిళలకు ఉచిత శిక్షణలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు నిరంతరంగా తమ సంస్థ అధ్యక్షురాలు వైఎస్ భారతమ్మ కొనసాగిస్తున్నారని చెప్పారు.మహిళలు,యువత,పేదలు ఆర్థికంగా నిలబడేలా చేయడమే సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇందుకోసం భారతమ్మ వారి సొంత నిధులను ఖర్చు పెడుతున్నారని వివరించారు.నిరుపేదలకు జీవనోపాధి నిమిత్తం వ్యాపారాలు పెట్టించారని చెప్పారు.కొందరికి జీవాలు,పాడి పశువులు పంపిణీ చేశారన్నారు. పేద మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే వారి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఫిబ్రవరి 2 వ తేదీ నుంచి మలి విడత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానించాలని సంఘం అధ్యక్షురాలు వైయస్ భారతి రెడ్డి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.కావున కడప నగర పరిసర ప్రాంత మహిళలందరూ ఈ ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయసు ఉన్న మహిళలు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.శిక్షణానంతరం మహిళలకు సర్టిఫికెట్ ఇస్తామన్నారు. ఆసక్తి గల మహిళలు శిల్పారామం ప్రక్కన ఉన్న ఇందిరా మహిళా మండలి కార్యాలయానికి రావాలన్నారు.వివరాలకు 8897756577, 7075525100 అనే సెల్ నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు

# ప్రకృతి వ్యవసాయంపై కన్వర్జెన్సీ కార్యక్రమం



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండల కేంద్రంలో గల మండల సమైక్య ఆఫీస్ నందు వ్యవసాయ శాఖ, మండల సమైక్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, యం. యస్. ఓ.బి లు అన్ని శాఖలు కలిపి వెలుగు ఆఫీస్ లో మీటింగ్ ఏర్పాటు, మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకుని పోయే ప్రక్రియలో సిబ్బంది అందరూ కలిసిమెలిసి రైతులకు అన్నివేళలా ప్రకృతి వ్యవసాయం పైన సలహాలు సూచనలు, ప్రకృతి వ్యవసాయం చేస్తామని ముందుకు వచ్చిన రైతులకు కషాయాలు జీవామృతాలు ఘనజీవామృతం పైన తయారు చేపిచ్చేదానికి సిబ్బంది అందరూ సంసిద్ధంగా ఉండాలని తెలియజేశారు. మండల సమైక్య ఎ.పి.యం. ప్రకాష్ రావు మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో వెలుగు సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెలుగు సిబ్బంది కలిసి గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని వి.ఓ. మీటింగ్ లో అలాగే గ్రామస్థాయిలో చిన్న మీటింగులు పొదుపు సంఘాలు రోజు జరుగుతూ ఉంటాయి ప్రతి మీటింగ్ లో ప్రకృతి వ్యవసాయాన్ని అజెండాగా మార్చి ప్రతి రైతుకు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన కల్పిస్తూ అలాగే భూమి లేని నిరుపేదలకు స్మార్ట్ కిచెన్ గార్డెన్స్ పైన అవగాహన కల్పిస్తూ మండలాన్ని ప్రకృతి వ్యవసాయం మోడల్ మండలం లాగా తీర్చిదిద్దడంలో తమ వంతు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. పకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని శాఖలతో కలసి పనిచేస్తూ పకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకు వెళ్లే ప్రక్రియలో మా వంతు పూర్తిగా రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు సూచనలు ఇస్తూ రైతులతో స్మార్ట్ గార్డెన్స్ వేపియడానికి రైతులకు అవగాహనా చేస్తున్నాము. ఈ మీటింగ్ కు హాజరైన వారు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వెలగు సి.సి. లు, ఓ.బి. లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. డి.యం.యం.టి. రాజశేఖర్ రెడ్డి, డిజిటల్ సంజీవరెడ్డి, యూనిట్ ఇంచార్జి లు, ఐ.సి. ఆర్. పి లు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - ఒకటవ పట్టణ సీఐ మహమ్మద్ రఫీ సూచనలు - హోప్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అవగాహన సదస్సు



మదనపల్లె,మేజర్ న్యూస్ : విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఒకటవ పట్టణ సీఐ మహమ్మద్ రఫీ సూచించారు.బుధవారం పట్టణంలోని హోప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మాదకద్రవ్యాలు,సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ మహహ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమైపోయాయని వీటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు.మాదకద్రవ్యాల అలవాటు పడితే భవిష్యత్తు నాశనమైపోతుందని వీటికి వీలైనంత దూరంగా ఉండాలన్నారు.అనవసరమైన లింకులను క్లిక్ చేయరాదని,అనుకోకుండా ఏమైనా సైబర్ నేరాలు జరిగితే 1030కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.అత్యవసర సమయాలలో డయల్ 100,112 సేవలు వినియోగించుకోవాలన్నారు.సైబర్ నేరాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయరాదని,విద్యార్థి దశలో చెడువ్యసనాల కారణంగా జీవితం దుర్భరంగా మారుతుందన్నారు.ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు సూచనలు పాటించి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు రఘు,శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి...!

### ఎన్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు



బద్వేల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం వెంటనే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని కోరారు . నేడు అట్లూరులో జరిగిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పి ఆర్ సి గడువు ముగిసి ఇప్పటికే రెండు సంవత్సరాల ఆరు నెలల కాలం పూర్తి అయ్యి నందున, జూలై 2023 నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పిఆర్సి అమలు చేయవలసి ఉన్నందున, ఉద్యోగులు ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, సంక్రాంతి కానుకగా వెంటనే్ా=జ కమిషన్ నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల హామీతో పాటు ఇటీవల ఉద్యోగ సంఘాలకు గౌరవ ముఖ్యమంత్రి గారు ా=జ మరియు మధ్యంతర భృతిపై స్పష్టమైన హామీ ఇచ్చినందున, హామీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం సంక్రాంతి కానుకగా ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు విడుదల చేసిన 2018 వ సంవత్సర కరువు బత్యం బకాయిలు చాలామంది ఉద్యోగులకు తమ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలలోను , జూూ ఉద్యోగులకు నగదు రూపంలో జమ కాలేదని అలాంటివారికి తిరిగి బిల్లు పెట్టుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని, ఈ విద్యా సంవత్సరంలో మిగిలిన నాలుగు ఐచ్చిక సెలవులు వ్యక్తిగతంగా కాకుండా గతంలో లాగా పాఠశాల మొత్తానికి ఇచ్చే విధంగా అధికారులు పునరాలోచించాలని, సి ఆర్ ఎం టి లవారి సమస్యలపై ఉద్యమ కార్యాచరణ దిశగా వెళుతున్నందున ప్రభుత్వం వెంటనే వారి ప్రధాన డిమాండ్ లైన మినిమం టైం స్కేల్ (మీూ) అమలుచేసి మిగిలిన వారి న్యాయబద్ధమైన కోర్కెలను పరిష్కరించాలని, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్టు అర్హతను రద్దు చేయాలని, బదిలీల చట్టం అనుసరించి పదోన్నతులకు , బదిలీలకు షెడ్యూల్ విడుదల చేయాలని, పంచాయితీరాజ్ శాఖ లాగా విద్యా శాఖలో కూడా ప్రత్యేక క్యాడర్ లను సృష్టించడం లేదా ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారానైనా కామన్ సర్వీస్ రూల్స్ ద్వారా విద్యాశాఖలో ఉన్న అన్ని క్యాడర్లకు పదోన్నతులు ఈ విద్యా సంవత్సరంలో జరిగేలా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అట్లూరు ఎంఆర్సి నందు ఎన్ టి ఏ మండల అధ్యక్షుడిగా ప్రాథమిక పాఠశాల మల్లినేనిపట్నం లో పనిచేస్తున్న కట్టా కృష్ణయ్యను, ప్రధాన కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల దిన్నెమీద పల్లెలో పని చేస్తున్న పోకల రమణారెడ్డిని, ఆర్థిక కార్యదర్శిగా ఉన్నత పాఠశాల అట్లూరు నందు తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పాండురంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మా దృష్టికి వచ్చిన ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని అదేవిధంగా మండల విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ టి ఏ రాష్ట్ర కౌన్సిలర్ మానుగుంట రవిశంకర్, జిల్లా గౌరవాధ్యక్షులు కూరాకు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

# చంద్రన్న సంచార చికిత్స ద్వారా మెరుగైన వైద్యసేవలను వినయోగించుకోండి : డాక్టర్ జి. రాజేష్ కుమార్




బద్వేల్ మేజర్ న్యూస్ : ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగరి పల్లె నందు మంత్రి సెక్టార్ సమావేశాన్ని మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరగడమైనది ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి రాజేష్ కుమార్ ప్రతి ఇండికేటర్ను రివ్యూ చేయడమైనది అనంతం ఫిజియోథెరపిస్టు బాడీ పెయిన్స్ మోకాళ్ళ నొప్పులు మొదలగు విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండి ఫిజియోథెరపిస్ట్ చెప్పినటువంటి ఎక్సర్సైజ్ పాటించి మన ఆరోగ్యము మన చేతిలో ఉంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొనడమైనది ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ఫీల్డ్ లెవల్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# గృహాలు పరిశీలించిన హౌసింగ్ డీఈ : శ్రీరాములురెడ్డి



పుల్లంపేట మేజర్ న్యూస్ : పుల్లంపేట మండలంలోని దలవాయిపల్లి, కొత్తపేట, పుల్లంపేట లేఔట్లలో నిర్మాణ దశలో ఉన్న గృహాలను డీఈ రాములు రెడ్డి పరిశీలించారు అలాగే లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన తమ కు కేటాయించిన గృహాలను త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపల పనులు ముగించాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు. గతంలో మంజూరు అయ్యి ఇళ్లను పూర్తి చేసిన కొందరి బిల్లులు ఆగిపోయిన విషయంలో, తమ్మిరెడ్డి అమ్మనిమ్మ శంకర్ రెడ్డి గృహాన్ని పరిశీలించిన డీఈ, వారి బిల్లు గతంలోనే చెక్ చేయబడిందని, త్వరలోనే రావలసిన నిధులు జారీ చేయబడతాయని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించిందని, త్వరలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కొంతమంది మంజూరు లేకుండానే ఇళ్లను నిర్మించుకుంటున్నారని ప్రభుత్వం సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని డీఈ శ్రీరాములు రెడ్డి స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆనంద్ వర్ధన్, సి.ఓ. గౌస్ఖాన్ పాల్గొన్నారు.

## మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### ఏ. మహేష్, 11వ అదనపు జిల్లా జడ్జి



పీలేరు మేజర్‌న్యూస్ : 29 తేదీన గురువారం సాయంత్రం అనగా, మన 11వ అదనపు జిల్లా కోర్టు హాలు నందు, జిల్లా పోలీసు అధికారులతో 11వ అదనపు జిల్లా జడ్జి గారు ఎ . మహేష్ సమావేశం నిర్వహించడం జరిగినది. సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని, ఇప్పటినుండి ప్రతిరోజు కేసుల వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలని, ఇప్పటినుండి కేసులు త్వరితగతింగా చేస్తే మార్చి 14వ తేదీన ఎక్కువ కేసులను మనం పరిష్కరించుకోవచ్చని, అలానే ప్రజలకి మనం న్యాయం చేయగలమని అధికారులకి తెలియజేశారు. రాజి చేసుకోవడం వల్ల ఇరు పార్టీలు కేసులు పరిష్కారం చేసుకోవచ్చని, తారతమ్యాలకు వెళ్లి, కేసులు పెట్టుకోవడం తగాదాలు వస్తాయని, అలాంటివి జరగకుండా ప్రతి ఒక్కరూ బాగుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్, రెండవ జుడీసీఎల్ మెజిస్ట్రేట్ శ్రీమతి శారద, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అధికారి, రాయచోటి, ఎం.ఆర్. కృష్ణమోహన్, కలకడ సిఐ, లక్ష్మణ, పీలేరు సిఐ, యుగంధర్, ఎక్సైజ్ సీఐలు, స్టేషన్ ఎస్సైలు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు కానిస్టేబుల్, ఏపీపీ శ్రీమతి శారద ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మతి బోనాల లేఖారాణి గ్రూప్-2 ఉద్యోగంలో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక



చిన్న మండేంమేజర్, న్యూస్ : ఆమె ఒంటిమిట్ట మండల తహసీల్దార్ కార్యాలయంలో విఆర్ఓగా పని చేస్తూ, ప్రస్తుతము డిప్యూటేషన్ మీద కడప కలెక్టర్ వారి కార్యాలయం నందు పిజిఆర్ఎస్ కంట్రోల్ రూమ్ లో పనిచేస్తున్నారు . ఆమె భర్త వంశీ గారు హైదరాబాద్ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. లేఖారాణి తల్లిదండ్రులు రెడ్డప్పయాదవ్ (టీచర్), లక్ష్మీదేవి గార్లు ప్రస్తుతము చిన్నమండెం లో నివసిస్తున్నారు.ఆమె హైస్కూల్ కేశాపురం. రాయచోటి నందుమరియుబీటెక్, మదనపల్లిలో ఆమె అత్తమామలు నాగేశ్వరరావు (రాఘవేంద్ర మెస్), వెంకటసుబ్బమ్మ గార్లు కడప నందు నివసిస్తున్నారు.ఉద్యోగం సాధించడం పట్ల స్థానిక ప్రజానీకంతో పాటు కుటుంబ సభ్యులు తోటి ఉద్యోగులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా తాళ్లూరి ప్రసన్నకుమార్ జన్మదిన వేడుకలు




కడప టౌన్, మేజర్ న్యూస్: హెచ్.ఆర్.పి.సి జాతీయ అధ్యక్షులు తాళ్లూరి ప్రసన్నకుమార్ జన్మదినోత్సవ సందర్భంగా కడప జిల్లా చైర్మన్ డాక్టర్ బి.డేవిడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ మంచాల చెన్నయ్య పాల్గొని రక్తదానం ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే రాయలసీమ చైర్మన్ నేసే జాన్ పాల్ రక్తదానం చేశారు.వీరితో పార్టీ రాయలసీమ క్రైమ్ డ్రగ్స్ చైర్మన్ వీరబల్లి జయకుమార్ రెడ్డి కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నపురెడ్డి రాణమ్మ, కడప జిల్లా ఎడ్యుకేషన్ సెల్ చైర్మన్ గురువు గారి వాసుదేవ కుమార్, కొండిశెట్టి సుదర్శన్, నందలూరు రైల్వే ఎగ్జిక్యూటివ్ నెంబర్ రాచూరి మురళి, విజయ నరసింహారెడ్డి, కడప తిరుపతి జిల్లా డైరెక్టర్ చాప లక్ష్మీ నరసయ్య, పులివెందుల మహిళా అధ్యక్షురాలు నేసే పావని, కడప ఇండియన్ రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు కడప బ్లైండ్ స్కూల్ విద్యార్థులకు ఫ్రూట్స్,స్వీట్స్,చాక్లెట్స్ పంచారు. విద్యార్థులు చదువు పట్ల జాగ్రత్తలు వహించాల్సిందిగా చదువు పైన ప్రతి విషయాలు అవగాహన కలిగి ఉండవలసిందిగా జిల్లా చైర్మన్ డాక్టర్ వి డేవిడ్ తెలిపారు.

## ప్రజలకు సకాలంలో సేవలు అందించాలి : అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### మండల సర్వసభ్య సమావేశంలో - ఎంపీపీ మల్లేశ్వరి , ఎంపీడీవో రఘురాం..






వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపీపీ మల్లేశ్వరి, ఎంపీడీవో రఘురాం అధికారులను ఆదేశించారు, బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తిస్థాయిలో అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని సూచించారు, ఈ సమావేశంలో మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తమ గ్రామాల్లోని ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు, ముఖ్యంగా తాగునీరు, వ్యవసాయం, రహదారులు, వైద్య సేవలపై చర్చ జరిగింది, అంబవరం గ్రామ సర్పంచ్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి బోర్ల వద్దకు వెళ్లేందుకు సరైన దారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, అలాగే గ్రామంలోని మంచినీటి పైప్?లైన్లు చాలా పాతవై తరచూ లీకేజీలు జరుగుతున్నాయని, వెంటనే నూతన పైప్?లైన్ మంజూరు చేయాలని కోరారు, దెబ్బతిన్న గ్రామ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు, కోట్లూరు గ్రామంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని అక్కడి సర్పంచ్ సభ దృష్టికి తీసుకువచ్చారు, దీనిపై స్పందించిన మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను సరఫరా చేస్తున్నామని, అదనపు సరఫరా కోసం ప్రభుత్వానికి ఇండెంట్ పంపామని, త్వరలో పూర్తిస్థాయిలో యూరియా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు, గోటూరు ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గోటూరు, వెంకటేశాపురం గ్రామాలకు పెన్నా నది నుంచి తాగునీటిని సరఫరా చేయాలన్నారు, గతంలో లక్షల రూపాయలు వెచ్చించి పెన్నా నదిలో బోర్లు వేసినట్లు గుర్తు చేస్తూ, ప్రస్తుతం చిన్నచిన్న మరమ్మతులు చేపడితే అవి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి వస్తాయని తెలిపారు, వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో పెన్నా నది బోర్లను తక్షణమే మరమ్మతులు చేసి పైప్?లైన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలని కోరారు, దీనిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశించారు, దిగువపల్లి గ్రామంలో వైద్య సిబ్బంది కొరత ఉందని సభ్యులు తెలిపారు, క్లినిక్?లో సిబ్బంది అందుబాటులో లేక ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదని అధికారులను అడిగారు, వెంటనే అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు, ఈ సందర్భంగా ఎంపీపీ మల్లేశ్వరి, ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు, ప్రజాప్రతినిధులు సూచించిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని చర్యలు చేపట్టాలన్నారు, ఈ సమావేశంలో రెవిన్యూ డిపార్ట్మెంట్ డిటి పార్వతి, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు..

## పార్టీ కోసం పదవి వదులుకున్న డా. తవ్వా వెంకటయ్య

### వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి



కడప టౌన్, మేజర్ న్యూస్: డా.తవ్వా వెంకటయ్య రాయలసీమ సాహిత్య పరిశోధనలతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలకమైన కార్యకర్తగా పనిచేయడం ప్రశంసనీయమని వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా.తవ్వా వెంకటయ్యను నియమించిన సందర్భంగా బుధవారం డా.తవ్వా వెంకటయ్య తన గురువు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డితో కలిసి వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత తమ ప్రభుత్వం లో అధికార భాషా సంఘం సభ్యునిగా తవ్వా వెంకటయ్య తెలుగు భాష కోసం ఎనలేని కృషి చేశారని, 2024లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన వెంటనే తన వంతు బాధ్యతగా అధికార భాషా సంఘం సభ్యత్వ పదవికి రాజీనామా చేసి జగన్మోహన్ రెడ్డి పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడని, నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ ఏమాత్రం తన స్వలాభం ఆశించకుండా పార్టీ కోసం పదవిని తృణప్రాయంగా వదులుకోవడం వెంకటయ్యలోని నిజాయితీకి, నిబద్ధతకు నిదర్శనమన్నారు.

వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తవ్వా వెంకటయ్య మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జీవిత జీవితాన్ని “ఓ ధీరుడి పయనం” పేరుతో అక్షరీకరించడం, మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి జీవితం పై “మూడు తరాల ప్రజాసారధి” పేరుతో పుస్తకాలు వెలువరించడం గొప్ప విషయమన్నారు. వెంకటయ్య మంచి సాహిత్య పరిశోధకుడని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పని చేస్తాడనే నమ్మకం ఉందన్నాడు తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టి పల్లె రఘురామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా, పుస్తకాల ద్వారా, ప్రత్యేక వీడియోల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం కోశాధికారి రెడ్డి శేఖర్ రెడ్డి, కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, మద్దిక సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

## సహజ పద్ధతి సాగుతో అధిక దిగుబడులు




చెన్నూరు మేజర్ న్యూస్: సహజ పద్ధతిలో పంటలను సాగుచేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్,మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి తెలిపారు.మండలంలోని గుర్రంపాడు గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో “పొలం పిలుస్తోంది” కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో చేపట్టగా ముఖ్య అతిథిగా ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు సహజ వ్యవసాయ విధానాలపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి,మస్క్ మెలాన్ (దోస) పంటల్లో రసాయనాలు వినియోగించకుండా తెగుళ్ల నియంత్రణకు అనుసరించవలసిన సహజ పద్ధతులను వివరించారు. ముఖ్యంగా వేపనూనె (నీమ్ ఆయిల్) వినియోగం,అంతర పంటలు (ఇంటర్ క్రాప్స్),సరిహద్దు పంటలు (బోర్డర్ క్రాప్స్), నీలం మరియు పసుపు స్టిక్కీ ట్రాప్స్ ద్వారా కీటక నియంత్రణ ఎలా సాధ్యమవుతుందో రైతులకు స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి రైతులకు పలు సూచనలు,సలహాలు అందించారు. రైతులు సహజ వ్యవసాయంపై ఆసక్తి చూపుతూ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.చెన్నూరు మండలంలో సహజ వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్?ఎఫ్ కేడర్లు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో విమర్శలు సహజం

## వ్యక్తిగత ఆరోపణలు తగవు - రాజకీయ నైతికత ఉండాలి

## వీఎన్.పల్లె మండల నాయకుడు-సొదుంసురేష్ కుమార్ రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సర్వసాధారణమని, అయితే అవి వ్యక్తిగత స్థాయికి దిగజారి రాజకీయ విలువలను దిగజార్చేలా ఉండకూడదని వీఎన్.పల్లె మండల నాయకుడు సొదుం సురేష్ కుమార్ రెడ్డి అన్నారు, కమలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొంతమంది నాయకులు రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని, ఎవరి రాజకీయ చరిత్ర ఏంటో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు, కడప జైలు రికార్డుల్లో ఎవరి పేర్లు ఉన్నాయో అందరికీ తెలుసునని, అలాంటి వారు ఇతరులను విమర్శించడం తగదని వ్యాఖ్యానించారు, చెన్నూరు మండలం శివాలపల్లెకు చెందిన శివారెడ్డి వ్యవహార శైలి మండలంలో అందరికీ తెలిసిన విషయమేనని, పగలు ఒక పార్టీ, రాత్రి మరో పార్టీ అంటూ రాజకీయాలు చేయడం ద్వారా ప్రజలను మభ్యపెట్టలేరని తీవ్రంగా విమర్శించారు, కేసుల్లో జైలు శిక్ష అనుభవించి వచ్చిన వారు ఇతరులను కూనీకోరులని విమర్శించడం సరికాదన్నారు, రాజకీయాల్లో పార్టీలు మారడం సహజమేనని, కానీ పార్టీ మారిన చరిత్ర ఉన్నవారు ఇతరులపై నైతిక విమర్శలు చేయడానికి అర్హులు కాదని తెలిపారు, వార్డు మెంబర్ పదవికి పోటీ చేయడానికి కూడా డబ్బులు తీసుకున్న ఘటనలు ప్రజలకు బాగా తెలుసునని ఎద్దేవా చేశారు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అయ్యే సమయంలో నా మద్దతు ఎలా ఉందో మరిచిపోవడం సరికాదని, ఎవరి రాజకీయ జీవితం ఎలా సాగిందో తనకు పూర్తిగా తెలుసునని అన్నారు, మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి గురించి పదేపదే చౌకబారు వ్యాఖ్యలు చేయడం టిడిపి నాయకులకు తగదని, రాజకీయాల్లో వయసు కాదు ప్రజాసేవ పట్ల నిబద్ధతే ముఖ్యమని తెలిపారు, నాకు కూడా పెద్దాయన గురువులని నేను కూడా పెద్దాయన కోసం 20 సంవత్సరాలుగా రాజకీయంగా పనిచేశానని, ప్రజల కోసం పోరాడుతూ జైలుకు వెళ్లిన అనుభవం కూడా తనకు ఉందని చెప్పారు, పెద్దాయన కుటుంబం కోసం నువ్వు ఏం చేశావు శివారెడ్డి చెప్పు అంటూ వన్ టైం ఎంఎల్ బయట ప్రచారం చేయడం నిజం కాదా అన్నారు, అబద్ధాలు చెప్పి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించే వారిని ప్రజలే తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు, మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డిని మాట్లాడడం సరికాదని స్థాయిని బట్టి మాట్లాడాలని ఎద్దేవ చేశారు, ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కొప్పోలు మాజీ సర్పంచ్ వీరారెడ్డి, బాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు..

# కోమన్నోతల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి రమేష్




**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కోమన్నోతల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో శెనగ పంట సాగు చేసిన ఏ-గ్రేడ్ మోడల్?ను పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ, ఏక పంట విధానాన్ని మాను కొని అంతర పంటలుగా శెనగతో పాటు నువ్వులు, అలసంద, పెసర, ఆవాలు, సజ్జ వంటి ఐదు రకాల పంటలు సాగు చేస్తే రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. నూతనంగా నియమితులైన విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రవీణను కోమన్నోతల గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిగా పరిచయం చేశారు. ఈ రబీ సీజన్ 2025లో సాగు చేసిన ప్రతి పంటకు పంట నమోదు తప్పనిసరిగా చేయాలని సూచించారు. గ్రామంలో జరుగుతున్న ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని క్షేత్రసాధ యిలో రైతులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.పంట నమోదు ఆధారంగానే రైతులు పంట భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు వంటి పథకాలకు అర్హులు అవుతారని తెలిపారు. పంట నమోదు ప్రక్రియను సిబ్బంది సకాలంలో పూర్తి చేయాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జయ నాయక్, రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రవీణ, ఏఈఓ,హరిశిల్ప రైతులు పాల్గొన్నారు.

# పైడికాలువలో చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

## మూడు రోజుల మహా కుంభాభిషేక మహోత్సవం

## పాపాగ్ని తీరంలో ఆధ్యాత్మిక వైభవం

## భక్తులతో కళకళలాడనున్న చెన్నకేశవ ఆలయం



ద మండల పరిధిలోని పైడికాలువ గ్రామంలో వెలసిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవ కుంభాభిషేక మహోత్సవం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు పూజ్య శ్రీ హరి నారాయణ స్వామి తెలిపారు, స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ శుద్ధ ప్రమోదశి నుంచి పౌర్ణమి వరకు జరిగే ఈ మహోత్సవాలు భక్తులకు విశేష ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదిస్తాయని పేర్కొన్నారు, పాపాగ్ని నది తీర ప్రాంతంలో వెలసిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక చైతన్యానికి చిరునామాగా నిలుస్తూ భక్తుల హృదయాలలో విశేష స్థానం సంపాదించుకుంటోంది మహాభారత కాలం నుంచి ఈ పుణ్యక్షేత్రానికి దైవ చైతన్య శక్తి ప్రవాహం కొనసాగుతుందని స్థానికుల విశ్వాసం తరతరాలుగా కొనసాగుతోంది, ఈ ఆలయంలో స్వామివారిని దర్శించిన మాత్రమునే భక్తుల మనస్సుకు అపూర్వమైన ప్రశాంతత కలుగుతుందని అనేక అనుభవ కథనాలు చెబుతున్నాయి, కాలసర్ప దోష నివారణకు విశేష ప్రసిద్ధి పొందిన ఈ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రతి శనివారం రాహుకాల సమయంలో జరిగే ప్రత్యేక పూజలు అభిషేకాలు భక్తులకు అద్భుత ఫలితాలను అందిస్తున్నాయని భక్తులు విశ్వసిస్తున్నారు, పంచామృత అభిషేకాలు వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించబడుతూ కన్నులకు వినులకు విందుగా నిలుస్తున్నాయి, స్వామివారి కృపతో అనేక మంది భక్తులు మానసిక ప్రశాంతత ఆరోగ్యం ఐశ్వర్యం సంతాన భాగ్యాలను పొందినట్లు చెబుతున్నారు, ఇలాంటి మహిమాన్విత క్షేత్రంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ శుద్ధ ప్రమోదశి నుంచి పౌర్ణమి వరకు జనవరి 30 శుక్రవారం నుంచి ఫిబ్రవరి ఒకటి ఆదివారం వరకు మూడు రోజుల పాటు శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ కుంభాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు, ఈ ఉత్సవాలు భక్తులకు అరుదైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించనున్నాయని దేవస్థానం ప్రధాన అర్చకులు పూజ్య శ్రీ హరి నారాయణ స్వామి తెలిపారు, మహోత్సవాలలో భాగంగా గణపతి పూజ అష్టోత్తర కలశ స్థాపన గోపూజ స్థలదేవత ప్రార్థన యాగమంటప ప్రవేశం మహాసంకల్పం ధ్వజారోహణం అనేక వేద హోమాలు యాగాలు నిర్వహించనున్నారు, చండీ హోమం మహామృత్యుంజయ హోమం నాగశాంతి పరిహార క్రతువులు లక్ష్మీనారాయణ హృదయ హోమం లక్ష్మీ నరసింహ హోమం వంటి విశేష పూజా కార్యక్రమాలు భక్తులకు సకల గ్రహ బాధల నుండి విముక్తి కలిగించే విధంగా నిర్వహించనున్నట్లు తెలిపారు, ప్రతి రోజు వేద పండితులచే వేద పారాయణాలు చండీ పారాయణాలు నిర్వహించబడుతూ స్వామివారి తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు, దక్షిణ కన్నడ ఉడిపి జిల్లా నుంచి వచ్చిన చండీ మేళం కేరళ సంప్రదాయ వాయిద్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకోనున్నాయని తెలిపారు, సాంస్కృతిక కార్యక్రమాలు దైవిక పౌరాణిక వేషధారణలు గానామృతం వంటి కార్యక్రమాలు ఉత్సవ వైభవాన్ని మరింత పెంచనున్నాయి, పౌర్ణమి రోజున ప్రధాన ఘట్టమైన స్వామివారి కుంభాభిషేక మహోత్సవం అనంతరం కళ్యాణ మహోత్సవం రథోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు, అదే రోజున మహా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి వేలాది మంది భక్తులకు ప్రసాదం అందించనున్నట్లు తెలిపారు, సకల లోక కల్యాణం అనే మహా సంకల్పంతో నిర్వహించబడుతున్న ఈ ఉత్సవాలు పైడికాలువ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత వెలుగులోకి తీసుకువస్తున్నాయని భక్తులు అభిప్రాయపడుతున్నారు, ఈ మహోత్సవాలకు భక్తులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో హాజరై స్వామివారి సేవలో పాల్గొని శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి వారి అనుగ్రహం పొందాలని దేవస్థానం కమిటీ సభ్యులు తెలియపరిచారు..



దేవస్థానం ప్రధాన అర్చకులు పూజ్య శ్రీ హరి నారాయణ స్వామి

# రంగాపురంలో తాగునీటి సమస్యలు

**పులివెందుల, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని పార్నపల్లి రోడ్డులో ఉన్న చిన్న రంగాపురం కాలనీలో గత ఐదు రోజులుగా మీరు రావడంలేదని కాలనీవాసులో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనవరిలోనే ఎండలు మండిపోతున్నాయి అప్పుడే తాగునీటి సమస్యలు ఏర్పడుతూ ఉండడంతో వేసవికాలంలో తాగునీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. సంబంధిత అధికారులకు అనేకమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఏ పనులు చేయాలన్నా నీరు అవసరం అలాంటిది ఐదు రోజులుగా నీరు రాకపోతే పనులు ఎలా చేసుకోవాలని వారు అంటున్నారు. ఎప్పుడో ఒకసారి వచ్చే నీటి కోసం కుళాయిల వద్ద గంటలు తరబడి వేచి ఉండాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రంగాపురం కాలనీవాసులు కోరుతున్నారు



# 29న రామాపురం క్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం

## ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ

**కమలాపురం మేజర్‌న్యూస్:** కమలాపురం మండల పరిధిలోని శ్రీరామాపురం పుణ్యక్షేత్రంలో గురువారం శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కొలువైన శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో గురువారం నాడు ఉత్తర ద్వారం నుంచి దేవదేవులు దర్శనం ఇవ్వనున్నారు .ఈ ప్రపంచంలోనే అత్యంత పురాతన విగ్రహ మూర్తులైన శ్రీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవతా మూర్తుల కు ప్రతి రోజు నిత్య కల్యాణాలు జరిగే ఈ ఆలయంలో ప్రతినెల శుక్లపక్ష ఏకాదశి రోజున ఉత్తర ద్వారం తెరుస్తుంటారు అన్ని ఆలయాలలో సంవత్సరానికి ఒక సారి మాత్రమే ఉత్తర ద్వారం తెరుస్తారు కానీ ఈ ఆలయంలో సంవత్సరానికి 12 సార్లు ఉత్తర ద్వారం తెరవడం ఒక విశిష్ట ప్రత్యేకత .శ్రీ మహా విష్ణువు మోక్ష అవతారంలో ఈ భువిలో ఎక్కడా లేనివిధంగా మోక్షమార్గం చూపుతూ వెలిసి ఉండడం ఈ ఆలయంలోని మూలవిరాట్ లోని ప్రత్యేకత .గత 15 సంవత్సరాలుగా ఆలయ పునః ప్రతిష్ట అనంతరం ప్రతినిత్యం హరిహర దేవత మూర్తులైన మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామికి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి కీ ఒకే వేదికపై నిత్య కళ్యాణం జరగడం ఈ ఆలయంలో మాత్రమే జరుగుతుంది .ఉత్తర ద్వారం పైన మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి కొలువై ఉండి ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు అనుగ్రహాన్ని ఇస్తుంటారు సాయంత్రం 5:30కు మాడ వీధులలో గరుడోత్సవం అనంతరం మహా మంగళ హారతి తీర్థ ప్రసాదములు నిర్వహిస్తారు ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆహార ఏర్పాట్లు చేస్తున్నారు .ఆలయ ప్రధాన అర్చకులు అన్నపురాజు జగదీష్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . మాఘమాస శుక్లపక్ష భీష్మ ఏకాదశి సందర్భంగా ఈ ఆలయంలో ఉత్తర ద్వార ప్రవేశం చేసి దేవతామూర్తుల ను దర్శించుకున్న భక్తాదలకు సకల శుభాలు జరుగుతాయని వేద పండితులు వివరిస్తున్నారు.



## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



ములకలచెరువు,మేజర్ న్యూస్: ములకలచెరువు మండల రెండవ విద్యాశాఖాధికారి డి.శంకరయ్య ఉత్తమ సేవలు అందించి 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మదనపల్లి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రము అందుకున్నారు.ఈ సందర్భంగా ములకలచెరువు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి ఎన్ వెంకటరమణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఉత్తమ అవార్డు గ్రహీతలకు మండల రెండవ విద్యాశాఖ అధికారి శంకరయ్య మరియు స్పెల్ బి కార్యక్రమాలలో 2వతరగతి విద్యార్థిని కె. దివిజను జోనల్ స్థాయి వరకూ వెళ్లడానికి సహకరించిన నాయునివారిపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు ఉండవల్లి ఉమా,ఉత్తమ ఉపాధ్యాయుడుగా పురస్కారం పొందిన సోంపాళ్యం ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు ఉమ్మడి వెంకటరమణలను దుశ్శాలువా,పూల మాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద రెడ్డి,అమరనాథ రెడ్డి,నర్సిరెడ్డి, శ్రీరాములు,వెంకటరమణ నాయక్, జనార్ధన రెడ్డి,శ్రీదేవి,మంజుల,రాధ, సుభాషిణి,బాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు.. ఎంపీడీఓ హరి నారాయణ



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని దేవలచెరువు పంచాయతీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించినట్లు ఎంపీడీఓ హరినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దినేశ్ కుమార్ తో కలిసి దేవలచెరువు పంచాయతీ పేయలవానిపెంట గ్రామంలో సందర్శించి వ్యవసాయబోరు,బావుల వద్ద రైతులతో చర్చించి నీటి సమస్య పరిష్కరించారు. త్వరలో గ్రామంలో మంచినీటి బోరు ఏర్పాటు చేసి నీటి సమస్య శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. అనంతరం అదే గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో తనిఖీ చేసి పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం హాజరు పట్టికలు మౌలిక సదుపాయాలు రికార్డులను పరిశీలించారు. అనంతరం భోజనం నాణ్యత, పౌష్టిక ఆహారం, గర్భిణీలు బాలింతలకు సరఫరా చేసే గుడ్లు,పాలు నాణ్యతను తనిఖీ చేశారు. పిల్లలను సొంత పిల్లలగా చూసుకోవాలని 100%హాజరు అయ్యేలా చూసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## మండలంలో నేడు రైతులకు యూరియా పంపిణీ - వ్యవసాయ అధికారి అమరనాథరెడ్డి



దువ్వూరు, మేజర్ మేజర్ : రైతులకు సాగులో అత్యంత కీలకమైన యూరియా డిమాండ్?ను దృష్టిలో ఉంచుకుని, దువ్వూరు మండల వ్యాప్తంగా యూరియాను అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి అమరనాథరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఆరు రైతు సేవా కేంద్రాల ద్వారా నేడు గురువారం పంపిణీ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల సౌకర్యార్థం ఆయా రైతు సేవా కేంద్రాల్లో వెళ్లాలని సూచించారు. కానగూడూరు రైతు కేంద్రం, కానగూడూరు గ్రామ రైతులకు, కృష్ణంపల్లె రైతు కేంద్రం, కృష్ణంపల్లె గ్రామ రైతులకు.చిన్నసింగనపల్లె రైతు కేంద్రం, చిన్నసింగనపల్లె మరియు గొల్లపల్లె గ్రామాల రైతులకు, చల్లబసాయపల్లె రైతు కేంద్రం, చల్లబసాయపల్లె మరియు మానేరాంపల్లె గ్రామ రైతులకు.గుడిపాడు రైతు కేంద్రం, గుడిపాడు గ్రామ రైతులకు.చింతకుంట-2 రైతు కేంద్రం, సంగటి తిమ్మాయపల్లె గ్రామ రైతులు యూరియా కావాల్సిన రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు మరియు పట్టాదార్ పాస్‌బుక్కులను వెంట తెచ్చుకోవాలని, అధికారులకు చూపించి ఎరువులను తీసుకెళ్లాలని ఏవో కోరారు. గత డిసెంబర్ నెల నుండి ఇప్పటి వరకు దువ్వూరు మండలంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా సుమారు 360 టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు ఏవో అమరనాథరెడ్డి తెలియజేశారు.

## రిమ్స్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



కడప క్రైమ్ మేజర్ న్యూస్: కడప నగరంలోని రిమ్స్ పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ లో రికార్డులు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను సైతం పరిశీలించి ఆహ్లాదకరంగా స్టేషన్ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సిఐ కి సూచించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని సిఐ ని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులు త్వరితగతిన విచారించి పరిష్కరించాలని పేర్కొన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా డే బీట్ లు, నైట్ బీట్ లు పెంచాలని ఆదేశించారు. అనుమానాస్పదంగా తిరిగే వారిని విచారించాలన్నారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పరిష్కరించాలని రిమ్స్ పి.ఎస్ సి.ఐ రామకృష్ణారెడ్డి ని ఆదేశించారు. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యను సావధానంగా విని చట్ట పరిధిలో న్యాయం చేయాలని సి.ఐ రామకృష్ణారెడ్డి కి సూచించారు.

## రెండు బార్ల దరఖాస్తుకు ఆహ్వానం ఎక్సైజ్ సీఐ గోపీ కృష్ణ

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : ఎర్రగుంట్ల, కమలాపురం మున్సిపల్ పరిధిలో రెండు బార్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఎక్సైజ్ శాఖ సిఐ గోపికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల-1, కమలాపురం-1 మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఒక్కొక్క బార్ అనుమతి కోసం రూ.5.30 లక్షలు చలానా ద్వారా ఆన్లైన్లో చెల్లించాల్సి ఉందన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ లోపల దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతి ద్వారా అర్హులను ఎంపిక చేసి బార్లు కేటాయిస్తారని తెలిపారు. లాటరీలో బార్లు దక్కించుకున్న వారు లైసెన్స్ కోసం ఏడాదికి రూ.35 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ మొత్తాన్ని ఏడాదిలో నాలుగు విడతలుగా చెల్లించవచ్చన్నారు. బారు లైసెన్సు మూడు సంవత్సరాల వరకు గడువు ఉంటుందని తెలిపారు ప్రతి ఏడాది 10 శాతం చొప్పున పెరుగుతుందన్నారు. వివరాల కోసం ఆన్లైన్లో గాని స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

## టిడిపి పార్లమెంటరీ వర్క్ షాప్ ద్వారా ఎంతో నేర్చుకున్నాం

**- రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు తలారి రాధ**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడి**




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పార్లమెంట్ కమిటీల వర్క్ షాపుకు మదనపల్లె పట్టణానికి చెందిన రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు తలారి రాధ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ నాయకులు,మంత్రి నారా లోకేష్ బాబు,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మరియు టిడిపి పార్టీ సీనియర్ నాయకులు హాజరై దిశా నిర్దేశం చేయడం జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంట్ జిల్లా పరిధిలో తెలుగుదేశం పార్టీ సమగ్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయడంతో పాటు,త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పార్లమెంట్ పరిధిలో అన్నివిభాగాలను సమన్వయం చేసుకొని,జిల్లా పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంటు పరిధిలో ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మదనపల్లె నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను ఏర్పాటు చేసిన సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించి పార్టీకి కానుకగా అందిస్తామని స్పష్టం చేశారు.

## మారుతి సుజుకి ఉద్యోగాలకు ఎంపికైన కమలాపురం పాలిటెక్నిక్ విద్యార్థులు

**ప్రిన్సిపాల్, సత్యనారాయణ రెడ్డి**





కమలాపురం, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాలిటెక్నిక్, కమలాపురం కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు కానాల బెనోనీ ప్రకాష్,వినకొటి ధీరజ్ లు దేశవ్యాప్తంగా నిర్వహించిన మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ నియామక ప్రక్రియలో ఎంపికయ్యారు. దేశవ్యాప్త స్థాయిలో నిర్వహించిన ఈ నియామకంలో ఈ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం ద్వారా ప్రభుత్వ పాలిటెక్నిక్, కమలాపురం అందిస్తున్న నాణ్యమైన సాంకేతిక విద్య, శిక్షణ, క్రమశిక్షణలకు నిదర్శనంగా నిలిచింది. ఇంజినీరింగ్ విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన సంస్థలో ఉద్యోగం పొందడం కళాశాలకు విశేష గౌరవాన్ని తీసుకొచ్చింది.ఈ విజయానికి కారణమైన ఈఈఈ విభాగ అధ్యాపకుల సమర్థవంతమైన బోధన, నిరంతర మార్గదర్శకత్వం, అలాగే సంస్థ శిక్షణ,నియామకాధికారి బి. రామకృష్ణ రెడ్డిఆధ్వర్యంలో అందించిన శిక్షణ, సహకారం ప్రశంసనీయమని చెప్పవచ్చు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్, కమలాపురం ప్రిన్సిపాల్ డి. సత్యనారాయణ రెడ్డి ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## రచ్చబండ ద్వారా గ్రామ కమిటీలు ఎంపిక



కలికిరి మేజర్ న్యూస్: రచ్చబండ ద్వారా వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ లు ఎంపిక చేస్తున్నట్లు మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పీలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మర్రికుంటపల్లి, పాత హజనవాడ నందు, మరియు మేడి కుర్తి గ్రామాలలో రచ్చబండ ద్వారా గ్రామ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు ప్రతి ఒక్క కమిటీ సభ్యుడు కూడా సైనికులుగా పనిచేసి కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి రాబోవు స్థానిక ఎన్నికలలో వైయస్సార్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. రాష్ట్ర మాజీ మార్కెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచార సమయంలో అనేక వాగ్దానాలు చేసి మాయమాటలతో ఓటర్లను మభ్యపెట్టి గెలిచిన తర్వాత వాగ్దానాలు మరిచి ఇచ్చిన వాగ్దానాలలో సగానికి సగం పైన కూడా నిర్వర్తించకపోవడం ప్రతి ఒక్కరు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నల్లారి శ్రీకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వి. హరి. పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్ట అధ్యక్షులు మద్దిరాల మల్లికార్జున, మర్రికుంటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు శివయోగి శివాజీ, మండల వైఎస్ఆర్సిపి కార్యదర్శి కంభం ద్వారకానాథ్ రెడ్డి, నాయకులు మధు రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆగామొహయుద్దీన్, జేఏసీ వ్యవస్థాపకుడు హనీఫ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సహదేవ, బాబు రెడ్డి ఎం సహదేవ రామకృష్ణ ,హరి , శివారెడ్డి ,సి సహదేవయ్య, జగన్ జాకీర్ శ్యాముల్, సతీష్, విశ్వనాథ రహిమాన్, పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ కలిసిన సయ్యద్ సలావుద్దీన్



**కడప టౌన్,మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్,రాష్ట్ర కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జగన్కు శాలువా కప్పి సత్కరించారు. గుంటూరు అంజిమన్ భూముల వ్యవహారానికి సంబంధించి భూములు కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా జగన్ ను కలిసి వినతి పత్రం అందించడం జరిగినది. ఈ విషయమై ఆయన కూడా సానుకూలంగా స్పందించి మీ ఉద్యమానికి మా పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారని సలావుద్దీన్ తెలిపారు. అలాగే వైకాపా ప్రభుత్వం రాగానే సంబంధిత జీవోను తొలింగిస్తామని ప్రకటించారు. లీజుదారులకు హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు సర్దార్ అబ్దుల్ కలాం,మౌల బేగ్, అజీజ్,నసీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి పల్లె గ్రామంలో పశువైద్య శిబిరం లేగ దూడల ప్రదర్శన



**కలసపాడు, మేజర్న్యూస్:** కలసపాడు మండలంలోని రెడ్డి పల్లె గ్రామంలో బుధవారం పాడి పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం, లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడమైనదని మండల పశువైద్యాధికారి ఏ.వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పశువుల కాపరులు వారి పశువులకు చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ ఆఫీసర్, సంయుక్త సంచాలకులు డాక్టర్ టి వి సుధాకర్ పాల్గొని 45 పాడి పశువుల గర్భకోచ చూలు, పరీక్షలు, పశువులు తిరిగి పొర్లినవాటికి వైద్య సౌకర్యం అందించారు. ఈ సందర్భంగా పశువుల కాపరిలు, యజమానులు రైతులు తమ పశువుల వైద్య సేవలు అందించడం పై కలసపాడు మండలం లోని రెడ్డిపల్లె ఎగువ తంబళ్లపల్లె రామా పురం, గంగాయపల్లె తదితర పశువుల కాపరులు తమ పశువులకు వైద్య సేవలు అందించడం పై రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చింతకుంట-2సచివాలయ ఉద్యోగిని మేఘ సుష్మిత ప్రతిభ

### గ్రూప్-2లో ఏఎస్ఓగా ఎంపిక



**దువ్వూరు, మేజర్న్యూస్:** కృషి, పట్టుదల ఉంటే లక్ష్యాన్ని సాధించడం అసాధ్యం కాదని దువ్వూరు మండలానికి చెందిన సచివాలయ ఉద్యోగిని దాసారెడ్డిగారి మేఘ సుష్మిత నిరూపించారు. ప్రస్తుతం అన్నపుశాస్త్రులపల్లె సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (విఏఏ)గా పనిచేస్తున్న ఆమె, ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ) గా ఎంపికై సత్తా చాటారు. మేఘ సుష్మిత గతంలో చింతకుంట-2 సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత బదిలీపై అన్నపుశాస్త్రులపల్లెకు వచ్చి రైతులకు సేవలు అందిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమై, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా ఎంపికవ్వడం విశేషం. సచివాలయ ఉద్యోగిని గ్రూప్-2లో ఉన్నత పదవికి ఎంపికవ్వడం పట్ల మండలంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మేఘ సుష్మితను మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు కాంతమ్మ, రామ్ చరణ్, మండలంలోని వ్యవసాయ అసిస్టెంట్లు, ఆర్టికల్చర్ అసిస్టెంట్లు ప్రత్యేకంగా అభినందించారు.

# గ్రేడ్ 2 జూనియర్ లైన్మెన్లను పర్మినెంట్ చేయాలి

### విద్యుత్ శాఖ మంత్రికి వినతి పత్రం ఇచ్చిన ఓఅండ్ఎం యూనియన్ నాయకులు



**కడప టౌన్ మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్?కు ఓ అండ్ ఎం యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. 2019లో నియమితులైన జూనియర్ లైన్?మెన్?లు అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నారని వారు తెలిపారు. ఈ సేవల సమయంలో పలువురు తమ ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ద్వారా గ్రేడ్ 2 జూనియర్ లైన్?మెన్?లను జూనియర్ లైన్?మెన్?లుగా కన్వర్షన్ చేసినప్పటికీ, కొందరు షిఫ్ట్ ఆపరేటర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో స్టే రావడం వల్ల ఇప్పటికీ పర్మినెంట్ అవకాశం కల్పించకపోవడం తీవ్ర మానసిక వేదనకు కారణమవుతోందని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అదే సమయంలో నియమితులైన ఇతర శాఖల ఉద్యోగులకు పదోన్నతులు, పర్మినెంట్ హోదా లభించగా, విద్యుత్ శాఖలోని గ్రేడ్ 2 జూనియర్ లైన్మెన్లు మాత్రం వెనుకబడ్డారని తెలిపారు. శాఖ ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఔట్?సోర్సింగ్ ఉద్యోగుల కేసుల కారణంగా తమ హక్కులు నిలిచిపోయాయని వారు వాపోయారు. విద్యుత్ శాఖలో నిర్వహణ ఆపరేషన్ విభాగం వెన్నెముకలాంటిదని, రెగ్యులర్ ఉద్యోగులు పగలు,రాత్రి అనే తేడా లేకుండా ప్రజలకు సేవలందిస్తూ శాఖ ప్రతిష్ఠను నిలబెట్టుతున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ వారికి సరైన గౌరవం, వారానికి ఒక రోజు సెలవు, ప్రత్యేక వేతన సవరణ, పెన్షన్ సౌకర్యం లేవని తెలిపారు. కావున ప్రభుత్వం శాసనసభలో చట్ట సవరణ చేసి గ్రేడ్ 2 జూనియర్ లైన్మెన్లను పర్మినెంట్ చేయాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి పనిభారం తగ్గించాలని, నిర్వహణ ఆపరేషన్ కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరించి న్యాయం చేయాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓ అండ్ ఎం యూనియన్ నాయకులు దావనం దొర బాబు, జి. చంద్ర ఓబుల్ రెడ్డి,పాలరాజు,జి మురళీమోహన్, కే మల్లికార్జున,శ్రీ హరి ప్రసాద్, జి రాజారెడ్డి,రమేష్ బాబు, పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాలతోనే ప్రాంత అభివృద్ధి సాధ్యం

### ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్




కడప, ఎడ్యుకేషన్, మేజర్న్యూస్ : విద్యార్థి ఉద్యమాలతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమని, అందుకు కడప ఉక్కు పరిశ్రమ, కడప--బెంగళూరు రైల్వే లైన్, పులివెందుల మెడికల్ కళాశాల ప్రయివేటికరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం కడపలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత అభివృద్ధిలో కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తైతే ప్రస్తుత సామర్థ్యం ప్రకారం దాదాపు 10 వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, లక్ష మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఉక్కు పరిశ్రమతో అనుబంధంగా వేలాది కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని, ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా కడప--బెంగళూరు రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే మెట్రోపాలిటన్ నగరమైన బెంగళూరుకు రవాణా మరింత సులభమవుతుందని చెప్పారు. ఇది విద్యార్థులకు, ఉద్యోగులకు, వ్యాపారాలకు, అలాగే స్థానిక వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్?కు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 2014 నాటికే పూర్తి కావాల్సిన ఈ రైల్వే లైన్ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ పూర్తి కాలేదని విమర్శించారు. వైద్యరంగం పరంగా ఎంతో ముఖ్యమైన పులివెందుల మెడికల్ కళాశాలను ప్రయివేటీకరించడం వల్ల వైద్యం, వైద్య విద్య ఖరీదై సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 11, 12, 13 తేదీలలో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బైక్ జాత నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి, నగర అధ్యక్షులు బాలు తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదిలి మహబూబ్ బి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ





పోరుమామిళ్ల మేజర్న్యూస్ : పోరుమామిళ్ల మండల "సూర్య నేటి దినపత్రిక విలేకరి" పొదిలి షరీఫ్ తల్లి మహబూబ్ బి బుధవారం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, రంగసముద్రం, పులివీడు పంచాయతీ సర్పంచ్ లు చిత్త రవి ప్రకాశ్ రెడ్డి, తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కమిటీ సెక్రటరీ రాజీవ్ భాషా నాయకులు మస్తాన్, గంగయ్య లు వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**వైసిపి అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి నివాళి**

పోరుమామిళ్ల మండల సూర్య నేటి దినపత్రిక విలేకరి పొదిలి షరీఫ్ తల్లి మహబూబ్ బి చనిపోయిన విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ



కలికిరి మేజర్ న్యూస్: రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కలికిరి మండలంలోని అద్ద వారి పల్లి గ్రామంలో జరుగుతున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. పంట సాగు చేసిన ప్రతి రైతుకూ ఈ కేవైసీ తప్పకుండా చేయాలని సూచించారు తర్వాత కొర్లకుంట గ్రామం ఎల్లంపల్లిలో నిర్వహించిన పొలం పిలుస్తోంది వర్షాధారిత ప్రాంత అభివృద్ధి పథకం ఆర్ఏడి శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యి సమగ్ర వ్యవసాయం మిశ్రమ వ్యవసాయంలో రైతులు పేదరికం నుండి బయటపడవచ్చు అని తెలియజేశారు. అలాగే కేవీకే మరియు రైతు శిక్షణ కేంద్రం వారు నిర్వహించిన వానపాముల ఎరువుల తయారీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం ఏడీఏ జి నాగప్రసాద్ కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ కే మంజుల ఏవో ఎం హేమలత కె వి కే సైంటిస్ట్ శ్రీనివాస్ ఏ ఈ ఓ లు ఎస్ ఇంద్ర, వి రాజేష్, బిటిఎం అమృత,కుమార్ రెడ్డి ఆర్ఎస్ కె ఇన్చార్జ్ మంజూష, రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద రైతుల పొట్ట కొట్టదండి మహాప్రభో..

### మదనపల్లె కలెక్టర్ కు ఫిర్యాదు...



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని రెడ్డికోట, కుక్కరాజుపల్లి పంచాయతీలలోని నాలుగు గ్రామాలకు చెందిన 84 మంది నిరుపేద ఎస్సీ,బిసి రైతుల46.527 ఎకరాల భూములను ఏపీఐఐసీ కి ధారాదత్తం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ విషయమై రెండు పంచాయితీల్లో ని దళితవాడ, ఈర్లవాండ్లపల్లి, పర్ల గొల్లపల్లి, రెడ్డికోటకు చెందిన నిరుపేద రైతులు గత నాలుగు మాసాలుగా జిల్లాకలెక్టర్, సబ్ కలెక్టర్, తాశీల్దార్లకు ఫిర్యాదులు చేశారు. గతవారం తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రైతులతో సమావేశమై రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి వెళ్లారు. రైతులు జీవనాధారమైన భూములు ఇచ్చేది లేదని గట్టిగా తమ వాదనలు వినిపించారు. అయినా రెవెన్యూ అధికారులు చాప కింద నీరులా తమ పనులు తాము చేసుకుంటూ పోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మా పెద్దల సంపాదించిన భూములు పోతే మాకు ఆత్మహత్య శరణమని జిల్లా కలెక్టర్కు లిఖిత పూర్వపు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఏపీఐఐసీకి భూముల సర్వే ఓవర్గం నాయకుల సలహాతో రెవెన్యూ అధికారులు మా భూములు ల్యాండ్ యాక్యువేషన్ చట్టం ద్వారా లాక్కోవాలని చూస్తున్నారని, రెవెన్యూ అధికారులు భూ కేటాయింపు విషయమై సంబంధిత రైతులకు 26-1-2026 తేదీన పేపర్ యాడ్ వేశారు తప్ప భూసేకరణ చట్టం ప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వ కుండా గ్రామస్థాయిలో రైతులతో విచారణ చేయకుండా భూసేకరణ పేరుతో భూములు లాక్కుంటే మేము ఎలా బతకాలని నిలదీస్తున్నారు. మా పూర్వీకుల నుండి మా భూములలో మామిడి, టెంకాయ చెట్లతో పాటు పశుగ్రాసం, వ్యవసాయ పంటలు పండించుకొని జీవిస్తున్నామని ఆ భూములు లేకపోతే మాకు ఆత్మహత్యలే శరణమని హెచ్చరిస్తున్నారు. టిడిపికి అండగా నిలబడితే మా భూములే లాక్కుంటారా..! టిడిపి ఆవిర్భావం నుండి ఈ నాలుగు గ్రామాల బిసి, ఎస్సీ నిరుపేద రైతులు పార్టీకి అండగా నిలబడి ఓట్లు వేసి గెలిపించినందుకు మా భూములే లాక్కుంటారా అని నిరుపేద రైతులు ఆక్రోషం వ్యక్తం చేస్తున్నారు. మా భూములు ఏపీఐఐసీకి అప్పగించాలని చూస్తే మా 84 కుటుంబాలు జీవనాధారం లేక రోడ్డున పడతాయని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మాలాంటి నిరుపేద రైతుల భూముల లాక్కోవడం సమంజసం కాదని వెంటనే మా భూములను ఏపీఐఐసీకి అప్పగించే తంతును ఆపాలని లేదంటే నడిరోడ్డుపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## పీలేరులో బార్ ఏర్పాటు కొరకు దరఖాస్తులు ఆహ్వానం



పీలేరు మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా పీలేరులో రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చినటువంటి నోటిఫికేషన్ లో మిగిలినటువంటి బార్ నకు సంబంధించి బుధవారం అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ అధికారి గజిట్ నోటిఫికేషన్ జారీ చేసి ఉన్నారు. బార్ యొక్క లైసెన్స్ కాల పరిమితి ఆగస్టు నెల 31,2028 వరకు ఉంటుంది, సదరు బార్ నకు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి నెల నాలుగో తేదీ సాయంత్రం 6:00 గంటలు, ఆ సమయంలోపల అప్లై చేయదలచిన వారు ఐదు లక్షల పదివేల రూపాయలు, ఐదు లక్షలు అప్లికేషన్ ఫీజు మరియు 10000 ప్రాసెసింగ్ ఫీజు నాన్ రిఫండబుల్ అమౌంట్ గా చెల్లించి దరఖాస్తును ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ లేదా హైబ్రిడ్ మోడల్ ద్వారా అప్లై చేసుకొనవచ్చును.లక్కీ డ్రాను ఫిబ్రవరి నెల 5వ తారీఖున జిల్లా కేంద్రం మదనపల్లిలో కలెక్టర్ ఆఫీస్ నందు ఉదయం 8 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. మిగిలిన వివరాలకు పీలేరు ఎక్సైజ్ కార్యాలయం తగిన వివరాలకు సంప్రదించాలని పీలేరు ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి తెలిపారు.

## సహృదయంతో గుంతలు పూడ్చే కార్యక్రమం



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని ఎస్ ఉప్పరపల్లి గ్రామం వద్ద నేషనల్ హైవే 716 గుంతల మైమవడంతో వాహనదారులు ముఖ్యంగా కార్లు గుంతల్లో పడి టైర్లు పగిలిపోవడం తీవ్రంగా జరుగుచున్నవని గ్రహించిన వైసీపీ నాయకులు గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం 2025 జనవరి కల్లా గుంతలు లేని నేషనల్ హైవేలో చేస్తామని చెప్పారు కానీ 2026 జనవరి నెల దాటిపోతున్న ఇంతవరకు కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి లేదని హైవే మీద వాహనదారులు ఇక్కట్లకు గురౌతున్నారని గమనించిన నాయకులు ఇబ్బందులు లేకుండా చేయాలని ఉద్దేశంతో మంచి పనికి శ్రీకారం చుట్టామన్నారు.చివరికి ఆ గ్రామస్తులు మాదినేని వెంకటరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వ్యవసాయ సలహా మండలి సభ్యులు మాజీ ఆయన సొంత నిధులతో గుంతలు పూడుస్తున్నారు ఇప్పటికైనా కడప చెన్నై హైవే716 రోడ్డు పైన ఉన్న గుంతలను పోడ్చువ లసినదిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు.

## వర్మీకంపోస్టుపై వృత్తి శిక్షణా కార్యక్రమం



కలికిరిమేజర్ న్యూస్: కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి నందు వర్మీకంపోస్టుపై వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమం కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ విధానంలో రసాయనిక ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగి భూసారం క్షీణిస్తుండడంతో పాటు వాతావరణ కాలుష్యం పెరగడం వల్లనూ, ఆహార పదార్థాలలో పురుగు మందుల అవశేషాలు ఎక్కువగా వుండటం వల్లనూ, ప్రజలు మరియు జంతువులు కాన్సర్ లాంటి వ్యాధులకు గురి అవుతున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో వినియోగదారుల అభిరుచుల్లో, కనిపిస్తున్న మార్పు కారణంగా సేంద్రీయ వ్యవసాయానికి ఆదరణ పెరుగుతోందని, ఈ విధానంలో పండిస్తున్న పంటలకు ఎక్కువ మార్కెటింగ్ డిమాండ్ ఏర్పడుతోందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచినట్టువంటి శివ నారాయణ, వ్యవసాయ సంచాలకులు, మాట్లాడుతూ వ్యవసాయం ప్రధానంగా వర్షాధార పంటలపై ఆధారపడి ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో నేల ఆరోగ్యం మెరుగుపరచడం, సాగు ఖర్చులు తగ్గించడం, దీర్ఘకాలిక దిగుబడులు సాధించడం ఎంతో అవసరం అన్నారు. ఈ లక్ష్యాలను సాధించడంలో వర్మికంపోస్టు అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే మన జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న వర్మికంపోస్ట్ పథకం గురించి వివరించారు. శివ నాగప్రసాద్, వ్యవసాయ సహాయ సంచాలకులు, (వాయల్పాడు) మాట్లాడుతూ వర్మికంపోస్టు అనేది పశు వ్యర్థాలు, పంట అవశేషాలు, కూరగాయ వ్యర్థాలను ఉపయోగించి వానపాముల సహాయంతో తయారయ్యే సహజ ఎరువు అని తెలియ చేసారు. ఇది నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచి, మట్టిలో జీవశక్తిని పెంచి, పంటలకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందిస్తుంది అని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయంలో ప్రధానమైన వర్మి కంపోస్టుతో ఔత్సాహిక రైతులు ఉపాధి పొందే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుంది అని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు రామ కృష్ణ రాజు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నాణ్యతగల వానపాముల ఎరువు తయారీ విధానం, వాడుక, వర్మి కంపోస్టులోని పోషక విలువలు, వ్యర్థాల పునఃవినియోగశీ తదితర అంశాలపై సోమ శేఖర్ బాబు, శాస్త్రవేత్త వివరించారు. తదుపరి కెవికె లోని వివిధ వ్యవసాయ వ్యర్థాలను సేకరించడం, వాటిని వర్మికంపోస్ట్ తొట్లకు నింపడం, నాణ్యమైన వర్మికంపోస్ట్ మరియు వాన పాములను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు, సిబ్బంది మరియు 30 మంది రైతులు పాల్గొన్నారు.

## 7వ రోజుకు చేరుకున్న బాలికా దినోత్సవ సంబరాలు

### - పోర్డ్ సంస్థ బృందంచే ప్రత్యేక అవగాహన
### - వెల్లడించిన సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ వెల్లడి




మదనపల్లె,మేజర్ న్యూస్ : పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో 7వ రోజున బాలిక దినోత్సవ సంబరాలను పోర్డ్ సంస్థ బృందం కొనసాగించారు.ఫోర్డ్ మరియు క్రై సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులుగా ప్రతిష్టాత్మకంగా మదనపల్లె పట్టణం,పెద్దమండ్యం మండలంలోని గ్రామాలు,కాలనీల్లో జాతీయ బాలిక దినోత్సవ చైతన్య కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులకు బాల్య వివాహాలను అరికట్టడం,18 సంవత్సరాలు నిండే వరకు బాలికల విద్యను కొనసాగించాలని,అదే విధంగా బాలికలు బాలురతో సమానంగా విద్య,వైద్యం,ఆహారం,ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఇందులో ఎలాంటి తేడాలు లేకుండా చూడాలని సమగ్ర అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ మాట్లాడుతూ మదనపల్లెలో దేవళం వీధి,సైదాపేట కాలనీలతోపాటు తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్దమండ్యం మండలంలోను అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు.ఇందులో భాగంగా తల్లిదండ్రుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు.సమాజంలో బాలబాలికల మధ్య వివక్ష లేకుండా పిల్లలంతా సమానంగా ఎదగాలనే సంస్కృతిని ఏర్పాటు చేసే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో అంగన్వాడి టీచర్లు స్వర్ణలత,లత ఏఎన్ఎంలు విజయలక్ష్మి,నాగరత్న,ఆశా వర్కర్ విమల,ఫోర్డ్ సంస్థ సిబ్బంది జయలక్ష్మి,జలజాక్షి,అల్తాఫ్ బాషా,నరసింహ,బాలికల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## శ్రీవారికీ వైభవంగా పుష్పయాగం



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి తిరుమంజనం తోబాటు వైభవంగా పుష్ప యాగం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారితో బాటు శ్రీదేవి భూదేవి ఉత్సవర్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు తిరుమల నుండి తెప్పించిన పలు రకాల పుష్పాల ను అలంకరించారు. ఉదయం స్వామివార్లకు తిరు మంజనం గావించి. తదుపరి పాలు రకాల పుష్పాలను స్వామివారికి అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారి సేవా కార్యక్రమంలో మంగళ వాయిద్యాలు, హరినామ సంకీర్తనలు, గోవింద నామస్మరణతో కార్యక్రమం నిర్విఘ్నంగా సాగింది. ఈ కార్యక్రమంలో వందలాదిగా మహిళలు, భక్తులు హాజరై స్వామివారికి పూజలు నిర్వహించి పుష్ప యాగాన్ని సందర్శించి తరించారు. ఈ కార్యక్రమాన్ని టిటిడి అర్చకులు కృష్ణస్వామి, రమేష్ స్వామి అర్చకుల బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, నగేష్, మురళి మారుమూల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

## రైతులు పాడి పశులబీమాను వినియోగించుకోండి.. పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ రసూల్ సాబ్.



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి, ఎగువ బోయపల్లెలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పసు ఆరోగ్యశిబిరాలను పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ రసూల్ సాబ్ సందర్శించారు.పాడి రైతులు పశు బీమా, పెయ్య దూడల సూదులను సద్వినియోగం చేసుకోవాలని మదనపల్లె పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ రసూల్ సాబ్ సూచించారు. ఈ శిబిరంలో 187 పశువులకు బ్యాటాక్స్ పిచికారి, 38 పశువులకు గర్భకోశ వ్యాధిచికిత్స, 130 పశువులకు నట్టల నివారణ మందు తాపించారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ రూ 300 చెల్లించి మూడేళ్లు కాలానికి రూ 30వేలు బీమా, గొర్రెలకు రూ 60 లతో రూ 6000 బీమా పొందవచ్చని అవకాశాన్ని సద్విని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ సుమిత్ర, మండల డాక్టర్ విక్రమ్ రెడ్డి, అంబులెన్స్ డాక్టర్ ఇందు, సహాయకులు భాస్కర్ రెడ్డి, సాదిక్ భాషా, కిరణ్, ప్రవీణ్, రమేష్ పాడిరైతులు పాల్గొన్నారు.

## మిట్స్ యూనివర్శిటీలో సుమతి శతకం సినిమా ప్రమోషన్స్



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు బుధవారం సుమతి శతకం తెలుగు సినిమా ప్రమోషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఇందులో భాగంగా చిత్రబృందం విద్యార్థులతో మమేకమై సినిమా విశేషాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా హీరో అమరదీప్ మాట్లాడుతూ కుటుంబ సమేతంగా వీక్షించదగిన కథాంశంతోపాటు విలువలతో కూడిన వినోదాన్ని అందించే ప్రయత్నమే ఈ సినిమా ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.మంత్రముగ్ధులను చేసే మా సినిమా టీజర్ ఇప్పటికే అభిమానులలో సంచలనం సృష్టించాయన్నారు.ఇది సినిమా విడుదల కోసం అంచనాలను పెంచిందన్నారు.అదేవిధంగా నటీనటులు తమ అనుభవాలను పంచుకుంటూ,యువత ఆశీస్సులు మరియు ప్రేక్షకుల ఆదరణే తమకు ప్రధాన బలమని పేర్కొన్నారు.మిట్స్ యాజమాన్యం,విద్యార్థులకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలియజేస్తూ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.సుమతీ శతకం సినీ బృందం మరియు విద్యార్థులు నృత్యాలతో అలరించారు.ఈ ప్రమోషన్ కార్యక్రమంలో హీరోయిన్ సైలి ఎం.చౌదరి,సినీ నటులు టేస్టీ తేజ,మహేష్ విట్టా,డైరెక్టర్ ఎం.ఎం.నాయుడు,మిట్స్ యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా,డాక్టర్ వి.మారుతీ ప్రసాద్,వై.ప్రదీప్ కుమార్,లక్ష్మి ప్రీతీ,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచండి



ఒంటిమిట్ట మేజర్ న్యూస్; ఉపాధి కూలీల శాతాన్ని పెంచాలని డ్వామా ఏపీడి ఆజాద్ తెలియజేశారు. బుధవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట ఉపాధి హామీ కార్యాలయంలో సిద్దోటం ఒంటిమిట్ట మండలాల అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఉపాధి పనుల పరిశీలనలో పారదర్శకత ఉండాలన్నారు. వీధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఏపీవో శంకర్ రెడ్డి, సిద్ధవటం ఏపీఓ నరసింహులు, సిద్ధవటం ఒంటిమిట్ట మండలాల ఉపాధి హామీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లల భద్రత మనందరి బాధ్యత

### చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం
### చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్



చిట్వేలి మేజర్న్యూస్ : ఆడపిల్లల భద్రత మనందరి బాధ్యతగా తీసుకొని వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చట్టాలపై విద్యార్థి దశ నుండే ఆడపిల్లలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. బుధవారం, చిట్వేలి మండల పరిధిలోని పోలోపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి యాప్ పై మూర్తి అవగాహన అవసరమన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. పాఠశాలల్లో కానీ ఇంట్లో కానీ బయట కానీ ఆడపిల్లల విషయంలో వారిని తాకే విషయంలో మంచి చెడు అన్న విధానాన్ని ఆడపిల్లలు తెలుసుకోవడం మంచిదన్నారు అలా చెడుగా ప్రవర్తించిన వారి వివరాలు ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆయన సూచించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ ఈ యొక్క అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మైనర్ బాలికలకు మోటార్ బైకు ఇవ్వరాదని తెలియజేశారు. పిల్లలకు బైక్ ఇచ్చి ప్రోత్సహించే తల్లిదండ్రులపై కేసు నమోదు కూడా చేస్తామని ఆయన తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకుంటే బాగుంటుందన్నారు. బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి ఉండాలన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు కచ్చితంగా ఉండాలని తెలియజేశారు. ఆడపిల్లలు అన్ని విషయాలపై సమాజంలో జరిగే చూసి తెలుసుకోవడం అనేది అవసరమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మార్పులు చేర్పులు చోటు చేసుకున్నప్పుడు అటువంటి సంఘటన తలెత్తినప్పుడు ఆడపిల్లగా తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి విషయాలపై పూర్తి అవగాహన కల్పించడం పోలీస్ శాఖ యొక్క బాధ్యతగా తీసుకొని ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ రాధిక,ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో అంగ వైకల్యాన్ని జయించిన వాహీద్



పుల్లంపేట, మేజర్ న్యూస్; రాష్ట్ర స్థాయిలో జరిగిన విభిన్న ప్రతిభావంతుల అథ్లెటిక్స్ లో కడప జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు మెడల్స్ పంట పండించారు.పారా క్రీడాలనందు పుల్లంపేట మండలానికి చెందిన ఎస్ఎండి వాహిద్ జావలిన్ త్రో నందు మొదటి బహుమతి,షాట్ పుట్ నందు తృతీయ బహుమతిగా బంగారు,కాంస్య పథకాలను అందుకోవడం జరిగింది. పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం లో ఉపాధ్యక్షునిగా ఎన్నో సేవలను అందించి ఇప్పుడు క్రీడల్లో కూడా రాష్ట్ర స్థాయిలో రాణించడం మా యొక్క సంఘానికి మంచి గుర్తింపు లభినట్టైనది.కావున భవిష్యత్తులో క్రీడలపై ఆసక్తి ఉన్నవారు ఆయా క్రీడల్లో ప్రావీణ్యత ఉన్నటువంటి వారు క్రీడా పోటీలు నిర్వహించేటప్పుడు రాణించేందుకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి తెలియజేశాడు. అలాగే రాష్ట్రస్థాయిలో బహుమతులు పొందిన ప్రతి ఒక్కరికి మా సంఘము తరపున అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. మా సంఘము తరపున విజయం సాధించిన మా క్రీడాకారుడు మా సంఘ ఉపాధ్యక్షునికి సంఘ సభ్యులందరి తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.క్రీడాకారుడు వహీద్ మాట్లాడుతూ నేను రాష్ట్రస్థాయిలో రాణించడం కోసం సహకరించిన జిల్లా అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, జాతీయ క్రీడాకారుడు శివకోటికి నా తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. నాలాగే ప్రతి ఒక్క దివ్యాంగులు మనోధైర్యంతో క్రీడల్లో రాణించాలని వైకల్యం అనేది మన శరీరానికే కానీ మనకు కాదని కావున ప్రతి ఒక్కరూ ధైర్యంతో ముందడుగు వేసి క్రీడల్లో కూడా రాణించే దిశగా ముందుకెళ్లాలని కోరుతున్నాను. కార్యక్రమంలో సంఘ కోశాధికారి నరసింహులు కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ రాజు,సంఘ వాలంటీర్ మురళి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం పరిమళించే విధంగా హెల్పింగ్ మైండ్స్ సేవలు

### - అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన సభ్యులు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తూ మదనపల్లి ఆర్టీసీ బస్టాండులో మరణించిన వ్యక్తి,మదనపల్లి టూ టౌన్ పోలీసు వారు మదనపల్లి బోధన ఆసుపత్రి మార్చురీలో అతని మృతదేహం ఉంచారు.వారం రోజుల నుండి అతని కుటుంబ సభ్యులు,రక్త సంబంధికులు ఎవరు ముందుకు రాకపోవడంతో హెల్పింగ్ మైండ్స్ బృందం మదనపల్లి హిందు స్మశాన వాటికలో హిందు సాంప్రదాయబద్దంగా పవిత్రంగా అతని మృతదేహానికి అంతక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ అంత్యక్రియల్లో హిందూ,ముస్లిం సోదరులు కూడా పాల్గొనడం చాలా విశేషం.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఏ మృతదేహాన్ని కూడా అనాధగా వదలకుండా మేమున్నామంటూ ఆఖరి మజిలీని వారివారి మతానుసారంగా సాంప్రదాయ బద్దంగా నిర్వహిస్తూ తమ సంస్థ సేవలు ముందుకు సాగుతున్నాయని మదనపల్లి పరిధిలో ఎవరైనా అనాధలుగా చనిపోతే వారి కుటుంబ సభ్యులు,రక్తసంబంధీకులు రాకపోతే ఆత్మ బంధువులుగా హెల్పింగ్ మైండ్స్ సంస్థ ముందుంటుందని పేర్కొన్నారు.మానవతా విలువలను పెంచుతూ,మత సామరస్యంగా సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలను మదనపల్లి పట్టణ ప్రజలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కమ్మల ఆనంద్,నవీన్,అమీన్,అంబులెన్స్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత పై అవగాహన సదస్సు



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కాలేజ్లో బుధవారం రహదారి భద్రతా ప్రచారం అనే అంశంపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని రాజంపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య వారి అధ్యాపక బృందం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం వి ఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ రహదారిపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా నియమాలు, హెల్మెట్ , సీటుబెల్ట్ ప్రాముఖ్యత, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు విలువైన సూచనలను క్షుణ్ణంగా వివరించారు.అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ యువత రహదారి భద్రతపై బాధ్యతతో వ్యవహరించాల్సిన ఎంతైనా ప్రతి ఒక్కరికీ అవసరం ఉందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహనను మరింత పెంచిందని కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య , అధ్యాపకులు పేర్కొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి - ఎంపీడీఓ జె. సుబ్బారెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఒక్కరికి పని కల్పించాలని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారము స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీడీఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు చేపట్టాలని, అడిగిన వారందరికీ పని కల్పించాలని, మెటీరియల్ స్టేజ్ వారిగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణా రెడ్డి , ఉపాధి హామీ ఏపిఓ లక్ష్మీ నారాయణ, ఈసి ఇందిరా ప్రియంక, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెలికల ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు




గాలివీడు,మేజర్ న్యూస్; సంరక్షణ మెలకువల ద్వారా మామిడి పంటలను అధిక దిగుబడి సాధించవచ్చని ఉద్యానవని అధికారిని సుందూరి పేర్కొన్నారు. ఆమె బుధవారం గాలివీడు మండలంలో పూత దశకు వచ్చిన మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ మామిడి తోటలో ప్రస్తుతం మొగ్గ మరియు పూత దశలో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం తోటలలో తేమ ఉండడం వలన తేనె మంచి పురుగు లేత చిగురుల నుండి మరియు గుత్తుల నుండి రసం పీల్చడం వలన అవి పూర్తిగా దెబ్బతిని దిగుబడి తగ్గిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. వీటి నివారణకు తోటలను శుభ్రంగా ఉంచుకోవాలని తోటలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని వీటితోపాటు కొమ్మలు కత్తిరింపు చేపట్టాలి అని ఆమె రైతులకు తెలియజేశారు. తేనెమంచు పురుగు నివారణకు వేప గింజల కాషాయం తో పిచికారి చేసుకోవాలని లేదా వేప నూనె10000 పి పి ఎం మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటికి కలిపి ఏదైనా పురుగుల మందులు కలిపి పిచికారి చేయాలని తెలిపారు. రసాయన మందులైన బు ప్రో ఫజిన్ 25 శాతం ఎఫ్ 1.5 ఎశ్రీ ఒక లీటరు నీటితో కలిపి పిచికారి చేసుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ

### - ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ గోపాల్ రెడ్డి



బి.కొత్తకోట,మేజర్న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలోని ఆదర్శ పాఠశాలలో సరస్వతి పూజను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిఐ గోపాల్ రెడ్డి మరియు స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటరమణ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.130 మంది విద్యార్థులకు కో-ఆప్షన్ సభ్యులు ప్రసాద్ మరియు వెంకటేశ్వర్లు అలియాస్ బాబు తన సొంత నిధులతో విద్యార్థులకు పరీక్ష రాసే ప్యాడ్లు,పెన్నులను బహుమతిగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి మండల కీర్తి ప్రతిష్టలు పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ లిశా నందిని,ఉపాధ్యాయులు శ్రీనివాసులు నాయక్, రామకృష్ణ, పద్మావతి నాగసాయి లీల, కనీమియి, హనుమంత్,రెడ్డి కేశవులు, జహీర్ ఖాన్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపి కడప జిల్లా యువజన విభాగ జాయింట్ సెక్రెటరీగా కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి



కడప మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి ని వైయస్సార్ కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీగా నియమించినందుకు వైయస్ఆర్సిపి కడప జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి ని కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు కడప జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నన్ను గుర్తించి నియమించారు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని మనస్ఫూర్తిగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తాను. మీ అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ఎప్పటికీ మీ ఆశీస్సులు, మద్దతు ఇలాగే నాపై ఉండాలని కోరుకుంటున్నానాన్నరు. నిరంతరం పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు.

## భూమి కబ్జాల నుంచి మా భూమి కాపాడండి,,



గాలివీడు,మేజర్ న్యూస్; గాలివీడు మండలం అరవీటివారిపల్లి లోని నివాసం ఉంటున్న సర్వేనెంబర్ 896/1, 0.41.సెంట్లు విస్తీర్ణం కలదు మా సొంత భూమి అయినా 41 సెంటు గాలివీడు మండలం. గోరం చెరువు గ్రామం పంచాయతీ ఆవుల శెట్టివారి పల్లి గ్రామంలో నివాసం ఉంటున్న చిన్న కోట్ల వెంకటరమణ వారి తాతల కాలం నుంచి భూమి సాగు చేస్తున్నారు కావున కొంతమంది అదే గ్రామంలోని సంబంధించిన భూకబ్జాదారులు వారి పేర్లు (1)ఆవులశెట్టి కృష్ణ (2)ఆవులశెట్టి శ్రీనివాసులు, (3)ఆవులశెట్టి రామచంద్ర (4)ఆవులశెట్టి నాగేశ్వర అను వీరు నలుగురు కొడుకులు తండ్రి అయిన ఆవులశెట్టి సంజీవ్ మరియు (5)ఆవులశెట్టి శ్రీరాములు తండ్రి చౌడయ్య అను ఐదుగురు అదే విధంగా చిన్నకోట్ల వెంకటరమణ వారి కుటుంబం సభ్యులను బెదిరించి ఈ భూమి మాకు ఇస్తావా లేకుంటే చస్తావని అని బెదిరించి అతని భయభ్రాంతులకు గురి చేశారు అదేవిధంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలోని తమరు మొరపెట్టుకొని అక్కడున్న ఉన్నత అధికారులు డిప్యూటీ తాసిల్దారు గారు కచ్చితంగా మీకు న్యాయం చేస్తామని చెప్పి హామీ చేశారు. సంఘం నాయకులు శ్రీరాములు, ప్రజలు రామచంద్రనాయుడు, సి వెంకటరమణ. నాగరాజు. శ్రీనివాసులు వెంకటేష్. పాల్గొన్నారు.

## అమిన్ పీర్ దర్గాను దర్శించుకున్న సుమతి శతకం మూవీ టీం



కడప మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం కడప అమీన్ పీర్ దర్గాను సుమతి శతకం మూవీ టీం చిత్ర యూనిట్ బుధవారం పెద్ద దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన కడప అమీన్ పీర్ పెద్ద దర్గా ను దర్శించుకోవడం మా పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ దర్గాను దర్శించుకోవడం వల్ల మనసుకు ప్రశాంతత కలిగిందన్నారు. ఈ దర్గాను దర్శించుకున్న వారు ఎంతో ప్రఖ్యాతగాంచారన్నారు. ముఖ్యంగా ఎంతో మంది సంగీత దర్శకులు సినీ నటులు డైరెక్టర్లు రాజకీయ నాయకులు ఎంతో మంది ప్రముఖులు ఇక్కడికి వచ్చి దర్శించుకోవడం వారి కోరికలు నెరవేరాయని తెలిసి మేము దర్శించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్ పీర్ పెద్ద దర్గా మేనేజర్ దగ్గరుండి ప్రార్థనలు చేయించారు.

## కలిచెర్ల పంచాయతీలో నీటి నిలువ కందకాల పనులు తనిఖీ

### - జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకుల వెంకటరత్నం



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : మండలంలోని కలిచెర్ల గ్రామపంచాయతీ,ఉరుసుగుట చుట్టూ జరుగుతున్న నీటి నిలువ కందకాలు పనులను బుధవారం అన్నమయ్య జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకుల వెంకటరత్నం తనిఖీ చేశారు.ఇందులో భాగంగా అక్కడ పనిచేస్తున్న ఉపాధి హామీ వేతనదారులతో ఉపాధి పనులపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు కనీసం 300 రూపాయలు వేతనం లభించే విధంగా 5 గంటలపాటు పనిచేయాలన్నారు.ఒక కుటుంబం మార్చి మాసాంతం లోపల 100 రోజులు పూర్తి చేసుకోవాలని,5 ఎకరాల లోపల ఉన్న రైతులు హార్టికల్చర్ పండ్ల తోటలను నాటుకోవాలని,అలాగే పశుసంపద కలిగిన రైతులు పశుగ్రాస కేంద్రాలను నిర్మించుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా వాటర్ షెడ్ పనులకు సంబంధించి రెండు ఫారం పౌండ్ పనులను తనిఖీ చేశారు.అనంతరం ఉపాధి సిబ్బంది అందరితో ఎంపీడీవో కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇప్పటి వరకు పనిచేసిన కుటుంబం అన్నింటికీ మార్చి మాసాంతంలో గల వంద రోజులు పని కల్పించాలని సగటు వేతనం 300 రూపాయలు వచ్చే విధంగా పనిచేయించాలని,కొండదొడ్లు నాటాల్సిన రైతుల ఇంకా నాటని వారు ఎవరైనా ఉన్నట్లయితే వారందరి చేత నటించాలని,వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పండ్ల తోటలు పెంచుకునే లబ్ధిదారులను గుర్తించాలన్నారు.కంపాస్ స్వీట్స్,వ్యక్తిగత సోప్ బిట్లు కాంపౌండ్స్ నీటి నిలువ కుంటలు కాలువ పనులను చెరువు అభివృద్ధి పనులను గుర్తించమని మరియు మెటీరియల్ పేమెంట్లకు సంబంధించి క్యాటిల్ షెడ్లు,నీటితొట్లు,ఫోడర్,హార్టికల్చర్ మరియు సిసి రోడ్ల పేమెంట్స్ చెల్లించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపీడి నందకుమార్ రెడ్డి,ఎంపీడీవో శ్రీధర్ రావు,ఏపీవో సురేంద్ర నాథరెడ్డి,సాంకేతిక సహాయకులు కుమార్,సునీల్,పురుషోత్తం రెడ్డి,వెంకటరమణ,కంప్యూటర్ ఆపరేటర్లు భాస్కర్,శివానందరెడ్డి,గంగాధర మరియు అన్ని గ్రామ పంచాయతీలో చెందిన క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## తాతిరెడ్డి పల్లెలో పాత కక్షలతో మచ్చు కత్తితో దాడి చేసిన వ్యక్తికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష

### కడప ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు తీర్పు

లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండలంలోని లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని నమోదైన క్రైమ్ నెంబర్ 51/2024 (బ/ం 324, 326, 307 ఖ్రజ) కేసులో నేరం రుజువు కావడంతో తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముద్దాయి వెన్నపూస నారాయణరెడ్డి కీ ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.3,000/- జరిమానా విధిస్తూ కడప ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె. ప్రతూష కుమారి తీర్పు వెలువరించారు.

**ఫిర్యాది వివరాలు:**

ఆకుల లక్ష్మీనారాయణ, తండ్రి: పెద్ద నారాయణ, వయస్సు: 48 సంవత్సరాలు, తాతిరెడ్డిపల్లి గ్రామం, లింగాల మండలం.

**ముద్దాయి వివరాలు:**

వెన్నపూస నారాయణరెడ్డి, తండ్రి: కేశవరెడ్డి, వయస్సు: 46 సంవత్సరాలు, తాతిరెడ్డిపల్లి గ్రామం, లింగాల మండలం, కడప జిల్లా.

**కేసు వివరాలు:**

2024 మార్చి 24న ఫిర్యాది పార్నపల్లి నుంచి తన గ్రామానికి మోటార్ సైకిల్?పై వెళుతుండగా, ముద్దాయి తన మోటార్ సైకిల్?తో వెనుక నుంచి ఢీకొట్టి ఫిర్యాదిని కింద పడేశాడు. అనంతరం చంపాలనే ఉద్దేశంతో మచ్చు కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటనపై అప్పటి లింగాల ఏఎస్సై పి. ప్రభాకర్ కేసు నమోదు చేయగా, అప్పటి ఎస్సై కృష్ణయ్య దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.

**కోర్టు తీర్పు:**

సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన న్యాయస్థానం ముద్దాయి నేరం చేసినట్లు నిరూపణ కావడంతో ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.3,000/- జరిమానా విధించింది.

**ఎస్పీ అభినందనలు:**

ఈ కేసులో నేరం రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించిన పులివెందుల డీఎస్పీ బి. మురళి నాయక్,పులివెందుల రూరల్ ఇన్?స్పెక్టర్ ఎన్.వి. రమణ,లింగాల ఎస్సై డి. జగదీశ్వర రెడ్డి,సెషన్స్ కోర్టు ఏఎస్సై పి.వి. శేషయ్య,కోర్టు మానిటరింగ్ సెల్ హెడ్ కానిస్టేబుల్ కె. భాస్కర్ రావు,అలాగే అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలాజీ,సమర్థవంతంగా వాదనలు వినిపించినందుకు కడప జిల్లా ఎస్పీ,నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ అభినందించారు.

## ద్విచక్ర వాహనం బోల్తా పడి వ్యక్తికి గాయాలు



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సరస్వతి విద్యా మందిరం సమీపంలో ద్విచక్ర వాహనం బోల్తాబడి భాషా అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వైట్ బిల్డింగ్ సమీపంలో నివాసముంటున్న భాష అనే వ్యక్తి ఆటోనగర్లో వెల్డింగ్ పనులు చేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా సరస్వతి విద్యా మందిరం సమీపంలో కుక్కలు అడ్డు రావడంతో పల్సర్ బైక్ అదుపుతప్పి బోల్తా పడింది ఈ సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు గుర్తించి 108 వాహనంలో పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.

## బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని శ్రీరామహల్ బైపాస్ రోడ్ భాగ్యనగర్ కాలనీలో నివాసముంటున్న శ్రీనివాసులు కుమార్తె కవిత అనే అమ్మాయి కనిపించడం లేదని వారి బాబాయ్ పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మంగళవారం ఉదయం నుంచి కనిపించకపోవడంతో సాయంత్రం పోలీసులకు ఫిర్యాది చేసినట్లు ఎస్సై తిమోతి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## పోతురాజు వెంకటసుబ్బన్న వర్ధంతి సందర్భంగా అన్నదానం



కడప మేజర్ న్యూస్ : పోతురాజు వెంకటసుబ్బన్న 3వ వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని జిల్లా పరిషత్ పక్కన ఉన్న ప్రేమాలయం నందు ఆయన జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం పోతురాజు సుభాష్ బాబు, పురుషోత్తం, పోతురాజు లోకేష్, కోడళ్ళు కూతురు భారతి, అల్లుడు సుబ్బరాయుడు బంధువులు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మానవతావాది, పేదల పెన్నిధి, మానవ సంక్షేమ తన సంక్షేమమని కోరుకున్న మహోన్నత వ్యక్తి అని జీవించినంత కాలం సమాజ అభివృద్ధి కోసం పాటుపడిన నిరంత కృషి వలుడని తెలిపారు మా మధ్యలో లేకపోయినప్పటికీ వారు చూపిన మంచి మార్గాలు వారు చేసిన సేవలు మాకు నిరంత మార్గదర్శకాలని వారు తెలిపారు. సాహిత్యానికి ఆయన చేసిన సేవలు అనన్య సామాన్యమన్నారు. సిద్ధవటం చరిత్రను ప్రజలకు తెలియజేసి ఎన్నో అవార్డ అందుకున్న గొప్ప వ్యక్తిని కొనియాడారు.

## రూట డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన డిఈఓ డా. షంషుద్దీన్



కడప టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) డైరీ, క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షంషుద్దీన్, రూట రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షంషుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఉర్దూ విద్యా వ్యవస్థను కాపాడేందుకు రూట సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న కృషికి ప్రశంసిస్తూ రూట రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్‌కు ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో రూట రాష్ట్ర డైరీ వింగ్ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీం సాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అఫ్జల్ బాష, రాష్ట్ర కోఆర్డినేటర్ ముహమ్మద్ అయ్యూబ్ , జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, జుబేర్ అహ్మద్ పాల్గొన్నారు.

## 57వ డి ఆర్ యు సి సి సమావేశంలో పాల్గొన్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి



రైల్వే కోడూరు,మేజర్ న్యూస్; గుంతకల్ లొ బుధవారం జరిగిన 57వ డి ఆర్ యు సి సి సమావేశంలో డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్త అధ్యక్షతన ,టిఆర్ఎస్ సీనియర్ డిసిఎల్ మనోజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రైల్వే కోడూరు నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలను భరత్ కుమార్ రెడ్డి రైల్వే అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. సమావేశం అనంతరం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు రైల్వే స్టేషన్లో కరోనా విపత్కర పరిస్థితుల్లో నిలుపుదల ఆపేసిన రైళ్ళను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని అందులో భాగంగా హరిప్రియ ఎక్స్ప్రెస్ మరియు చెన్నై సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ నిలుపుదల చేయాలని, రైల్వేకోడూరు రైల్వే స్టేషన్ ముందు భాగంలో ఆర్చి ఏర్పాటు చేయాలని, రెడ్డిపల్లి రైల్వేస్టేషన్ కు పోరాగాయం తెచ్చేలా చర్యలు చేపట్టాలని అంతేకాకుండా రైల్వే నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన రైల్వే అండర్ బ్రిడ్జ్ లకు సంబంధించి వర్షం వస్తే రాకపోకలకు ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని వాటికి సంబంధించి రేకులతో రూఫ్ ఏర్పాటు చేయాలని ఇలా పలు సమస్యలను అధికారులు దృష్టి తీసుకువెళ్లి నియోజకవర్గ ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. అధికారులు సమస్యలు విని సానుకూలంగా స్పందించి మీ యొక్క సమస్యలను త్వరగా పరిష్కారమే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని భరత్ కుమార్ రెడ్డి తెలిపారు.

## అందరి సహకారంతో నగరాభివృద్ధి కోసం ముందుకెళ్తా : మేయర్ పాక సురేష్



కడప క్రైమ్ మేజర్ న్యూస్: కడప నగర అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని ముందుకెళ్తానని మేయర్ పాక సురేష్ కుమార్ అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ లోని తన ఛాంబర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం గురించి గడిచిన కొద్ది రోజులుగా పత్రికా మాధ్యమాలలో అనేక విధాలుగా చర్చలు జరుగుతున్నాయని నేను ఎన్నికై ఇప్పటికి దాదాపుగా రెండు నెలలు పూర్తికావొస్తుంది. త్వరలోనే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నానని తెలిపారు. గత సంవత్సరం జూన్ 20వ తేదీన మాజీ మేయర్ సురేష్ బాబు అధ్యక్షతన ఛాంబర్ నందు జరిగిన జరిగిన సర్వ సభ్య సమావేశం లో 29 అంశాలను ఆమోదించారు. కానీ కమిషనర్ అప్పుడు జనరల్ బాడీ మీటింగ్ జరగలేదని పాలకవర్గమైన మేమంతా కూడా జరిగిందని వాదన చేసుకుంటూ కోర్టులో పిటిషన్ వేయడం జరిగిందన్నారు.ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ యాక్ట్ 1955 కన్సిడర్ ఇంట్రెస్ట్ ఆఫ్ జనరల్ పబ్లిక్ ఆఫ్ కార్పొరేషన్ ప్రకారం జనరల్ బాడీ మీటింగ్ లో జరిగిన 29 అంశాలు ఆమోదించామని కోర్టులో తెలిపారు. కానీ 29 అంశాలలో 26 అంశాలు మాత్రమే కమిషనర్ పొందుపరిచి మిగిలిన మూడు అంశాలు టేబుల్ అజెండా ద్వారా వచ్చాయి కాబట్టి వాటికి క్లారిఫికేషన్ రాస్తామని పెండింగ్ లో పెట్టారు. 29 అంశాలలో మిగిలిన మూడు అంశాలు కూడా పొందుపరచి మినిట్స్ లో రాయాలని పాలకవర్గ సభ్యులందరూ కూడా కమిషనర్ కు రేప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.జనరల్ బాడీ అజెండా ప్రిపేర్ చేయాలని జనవరి 12వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం సెక్రటరీకి లెటర్ పంపించడం జరిగిందని తెలిపారు.జనరల్ బాడీ లో అజెండా కొరకు సభ్యులందరికీ లెటర్స్ ఇవ్వమని మరియు12 అంశాలకు సంబంధించి లెటర్స్ కూడా కమిషనర్ కు రేప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆరు నెలల లోపల రెండు మీటింగ్ జరపాలని ఉంది. దాని ప్రకారం అజెండా కూడా ప్రిపేర్ చేశాము, అలాగే సభ్యులు ఇచ్చిన 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన ప్రపోజల్స్ కూడా అజెండాలో చేర్చమని అధికారులుకు ఆదేశాలు ఇచ్చాను. ఫిబ్రవరిలో అసెంబ్లీ సమావేశాలు అంత లోపలనే మీటింగ్ పెట్టాలని ఉద్దేశంతోనే మా పాలకవర్గం అంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బడ్జెట్ కు సంబంధించి ఎక్కువ నిధులు స్టాంప్ డ్యూటీ ద్వారా నెలకు ఒక కోటి 50 లక్షల రూపాయలు వస్తాయి, దాదాపుగా 36 నెలల నుంచి 54 కోట్ల రూపాయలు జమ కావాలి కానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కార్పొరేషన్ అకౌంట్లో జమ కాలేదు. ఈ స్టాంప్ డ్యూటీ మొత్తం జమ కాకపోవడం వల్ల కడప మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థిక స్థితి తీవ్రమైన లోటులో ఉందని తెలిపారు.అమృత్ ఫేజ్ 1 లో 43 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి. అందులో మిగిలిన 17 కోట్ల రూపాయలు నిధులు పెండింగ్ లో పడి లాప్స్ అయ్యాయి. ఈ నిధులు విడుదల కాకపోవడం వలన తాగునీటి సరఫరాపరులకు సంబంధించి కాంట్రాక్టర్లకు చెల్లింపు ,సామాగ్రి కొనుగోలు ,మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి నిధుల కొరత కారణంగా తాగునీటి సరఫరా పనుల పురోగతి ప్రతికూలంగా మారి నగర ప్రజలకు తాగునీటి సరఫరా అందించలేక ఉన్నామన్నారు. అసెంబ్లీ సమావేశాలు కంటే ముందే సర్వసభ్య సమావేశం జరపాలని ఉద్దేశంతోనే ప్రజల సమస్యలపై చిత్తశుద్ధిగా పాలకవర్గం ఉంటుందని కచ్చితంగా సర్వసభ్య సమావేశం జరిపి ప్రజల సమస్యలు ఎక్కడ కూడా లేకుండా రచ్చ లేకుండా సమావేశం జరిపే విధంగా ముందుకు పోతామని తెలియజేశారు.

## ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు పట్టణం వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ పై మండిపడ్డాడు. నియోజకవర్గానికి వారానికి ఒక్కసారి కూడా టిడిపి ఎమ్మెల్యే రావడం లేదు.నెలకు ఒక్కసారి చుట్టపు చూపుగా టిడిపి ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ నియోజకవర్గానికి వస్తున్నాడు.తన పి.ఎ తో నియోజకవర్గంలో సుధాకర్ యాదవ్ పాలన సాగిస్తున్నాడు.ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గంలో కనీసం 10 కోట్ల రూపాయలతో అయినా టిడిపి అభివృద్ధి పనులు చేయలేదు.వైసిపి ప్రభుత్వ హయాంలోనే మైదుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది.ఎమ్మెల్యేగా గెలిపించిన మైదుకూరు ప్రజలను పుట్ట సుధాకర్ యాదవ్ వెన్నుపోటు పొడుస్తున్నాడు.కనీసం సంక్రాంతి పండగకు కూడా నియోజకవర్గానికి రాకుండా హైదరాబాదులోనే ఉండిపోయిన ఘనుడు పుట్టా సుధాకర్ యాదవ్. పుట్ట సుధాకర్ యాదవ్ అవినీతిపరుడు కాబట్టే స్మార్టు ఫోన్ చేస్తే భయంతో వారి అకౌంట్లోకి కోటి రూపాయలు పంపించాడు. తాను అవినీతి నిరోధకుడు అని పదే పదే చెబుతూ సుధాకర్ యాదవ్ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నాడు. నియోజకవర్గంలోని ప్రజలు టిడిపి అవినీతిని గమనిస్తూనే ఉన్నారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు లింగన్న, వైస్ చైర్మన్ షరీఫ్, రాఘవరెడ్డి, ఎ. వి సుబ్బారెడ్డి, నెట్లపల్లి శివరాం, నరసింహారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ దంపతులు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం కాలువకట్ట తిరుమలగిరిలో వెలసియున్న శ్రీ మదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, శ్రీ లక్ష్మీదేవి--గోదాదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ద్వాదశ (12వ) వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసమ్మ లతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించిన స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవంలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పై స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య చిత్రపటాన్ని బహుమతిగా ఇచ్చారు. అలాగే పూలమాలలు, శాలువాలతో దంపతులను సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని కోరుతూ భక్తిపూర్వకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్స్ విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి తులసి సురేష్, నారాయణ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సత్యనారాయణ, తిరిగేలయ్య, సుధాకర్, ఓబయ్య, సురేష్ బాబు, వరప్రసాద్,వెంకటసుబ్బయ్య ,వెంకటనారాయణ, పాల్గొన్నారు.

## పశువుల ఉత్పత్తికి దాణా మరియు నిర్వహణ వ్యూహాలు అనే అంశంపై కిసాన్ మేళా

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొద్దుటూరులోని పశువైద్య కళాశాలలో ఈ నెల 30న సుస్థిర పశువుల ఉత్పత్తికి దాణా మరియు నిర్వహణ వ్యూహాలు అనే అంశంపై హైదరాబాద్ ఐసిఏఆర్ నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్పాన్సర్?షిప్?తో కిసాన్ మేళాను నిర్వహిస్తుందని కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాస కుమార్, కన్వీనర్, కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ కె. రాజ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర పశువైద్య కళాశాల వైస్ ఛాన్సిలర్ జె.వి. రమణ, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, వెంకటేశ్వర పశువైద్య కళాశాల డైరెక్టర్ ఆఫ్ ఎక్స్ టెన్షన్ ప్రొఫెసర్ శోభామణి, గెస్ట్ ఆఫ్ హానర్ హైదరాబాద్ ఐసిఏఆర్ నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ బసవ రెడ్డి, ఉటుకూరు ప్రిన్సిపాల్ సైంటిస్ట్ ప్రభాకర్ రెడ్డి, కడప జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్, జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ అండ్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి, జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా డ్వామా పిడి ఆదిశేష రెడ్డి, జిల్లా ఏపి ఎంఐపి పిడి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి సతీష్, జిల్లా సెరీ కల్చర్ అధికారి రామశివ దీక్షిత్ హాజరవుతారని వివరించారు. పశుపోషకులు, రైతులు పాల్గొని ఈ కిసాన్ మేళాలో పశువుల మేత, సమతుల్య ఆహారం, ఆధునిక యాజమాన్య పద్ధతులపై నిపుణుల ప్రసంగాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కల నెరవేరింది

### గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన పోట్లదుర్తివాసి డిప్యూటీ తహసిల్దార్ జింకా శశిధర్



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లోమండల పరిధిలోని పోట్ల దుర్తి గ్రామానికి చెందిన జింక శశిధర్ తన ప్రతిభను నిరూపించుకున్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమేనని చూపిస్తూ జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. ప్రస్తుతం చాపాడు మండలం సిద్ధారెడ్డి పల్లెలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. తన డ్యూటీలో ఉన్నప్పటికీ తాను గ్రూప్ 2 పరీక్షలు రాసి లక్ష్యాన్ని చేరుకోవాలని అనుకున్నారు. 2018 లో గ్రూప్ 2 పరీక్ష రాయగా విఫలమయ్యారు. 2019 సచివాలయ పంచాయతీ సెక్రటరీగా ఉద్యోగం సాధించి ఎర్రగుంట్ల మండలంలోని పి.వెంకటాపురం గ్రామంలో పనిచేశారు. తన పట్టుదలను వదలకుండా సిద్ధమయ్యారు నేడు కలను సహకారం చేసుకున్నారు. తన ప్రయాణంలో ప్రతిరోజు ఉదయం తన విధులు ముగించుకుని రాత్రి వేళలో గ్రూప్ 2 పరీక్షకు పుస్తకాలతో గడుపుతూ క్రమశిక్షణతో చదువుకున్నారు. ఈ దారిలో అనేక అడ్డంకులు ఎదురైన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. ఇలా చివరకు డిప్యూటీ తాసిల్దార్ పదవికి ఎంపికై తన కలను నిజం చేసుకున్నారు. జింక శశిధర్ విజయం ఆయన కుటుంబానికి మాత్రమే కాదు గ్రామంలోని యువతకు కూడా స్ఫూర్తిగా మారింది. దీంతో ఆ గ్రామమంతా ఆనందమయంగా మారింది.

## క్యాంపస్ డ్రైవ్ లో పదిమంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



**వైవియు, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు విద్యతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయం పనిచేస్తుందని యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో పాల్గొనడం ద్వారా ఉద్యోగ నైపుణ్యాలు అలవడతాయన్నారు. విశ్వవిద్యాలయం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయభారతి మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనార్థం నిరంతరము క్యాంపస్ డ్రైవ్లు నిర్వహిస్తామన్నారు. 24/7.ఎఐ ఎంఎన్సి కంపెనీ ప్రతినిధి, సీనియర్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ ప్రణవ్ మాట్లాడుతూ కంపెనీ గురించి పరిచయం చేశారు. ఆర్గనైజేషన్లో చేరిన తర్వాత ఒక ఉద్యోగిగా ఎదగడానికి ఉన్న అవకాశాల గురించి కూలంకషంగా వివరించారు. రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ క్యాంపస్ ప్లేస్మెంట్స్ చక్కగా ఉపయోగించుకుని కెరీర్ కి బాటలు వేసుకోవాలని విద్యార్థులతో వివరంగా తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో 144 మంది విద్యార్థులు పాల్గొనగా నెలకి రూ. 31 వేలు జీతంతో 10 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ భారతి పాల్గొన్నారు.

# వైవీయూ విద్యార్థులు రోల్ మోడల్ కావాలి

### నిరంతర జ్ఞాన సముపార్జన మన ప్రగతికి దోహద పడాలి

వై.వి.యు., పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయంలో చదివిన విద్యార్థులు ఇతర విద్యార్థులకు రోల్ మోడల్ గా నిలిచేలా మీ కృషి కొనసాగాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో పీజీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు "ఇండక్షన్ ప్రోగ్రామ్ ను" బుధవారం ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ చదువు మనల్ని గొప్ప స్థితికి తీసుకెళుతుందన్నారు. నిరంతరం సబ్జెక్టు నాలెడ్జిని ఆధునిక జ్ఞానాన్ని తెలుసుకోకపోతే మనకంటే మెరుగైన నైపుణ్యాల గల వారు మన అవకాశాలను తీసేసుకుంటారని తెలిపారు. తాను 42 ఏళ్ల పాటు విద్యార్థిగా చదువులు కొనసాగిస్తూనే వచ్చానని గతి ఏడాది డేటా సైన్స్ కోర్స్ పూర్తి చేశానని తెలిపారు. ప్రతి విద్యార్థి తెలుగు మాట్లాడినంత సులువుగా ఆంగ్లం నేర్చుకోవాలని తద్వారా ప్రపంచ అవకాశాలను సొంతం చేసుకోవచ్చున్నారు. కులాలు మతాలకు అతీతంగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని ఉద్బోధించారు. విశ్వవిద్యాలయంలోని విద్యార్థులలో 70శాతం బాలికలు విశ్వవిద్యాలయంలో చదువుతుండడం మంచి పరిణామమన్నారు. విద్యార్థులు వారి కెరియర్ ను అభివృద్ధి చేసుకోవడంలో విశ్వవిద్యాలయ అధ్యాపకుల మార్గదర్శకాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానం పాటిస్తూ పాటిస్తూ మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. సాధారణ కుటుంబాల నుంచి అసాధారణ విజయాలు సాధించిన వారంతా నిరంతరం శ్రమించిన వారేనని తెలిపారు. మొబైల్ కు అడిక్షన్ కాకూడదని నాలెడ్జి పెంపొందించుకునేందుకు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఎవరైతే సెల్ ఫోన్ వాడు కుంటారో వాళ్లకు అద్భుత భవిష్యత్తు ఉంటుందన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత అవకాశాలను పొందడానికి ఒక మార్గమన్నారు. విద్యార్థి దశలో పుస్తకాలను జ్ఞానాన్ని అమితంగా ఇష్టపడాలన్నారు. కడప ఆర్డీవో జాన్




ఇర్విన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మనకున్న సమయాన్ని మన కలలను నెరవేర్చుకునేందుకు ఉపయోగించుకోవాలన్నారు. అవసరానికి తగ్గట్టు ప్రణాళిక రూపకల్పన అమలు జరగాలన్నారు. ప్రిన్సిపల్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అనేది విద్యార్థులకు ఒక ప్రయోగ వేదిక లాంటిదని , వారు చదువు మాత్రమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసాన్ని వృద్ధి చేసుకొనేదిగా ఉపయోగపడుతుందన్నారు. మానవతా విలువలు, కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయడం లాంటివి అలవర్చుకోవాలన్నారు. సంపూర్ణమైన మనిషిగా తయారయ్యేందుకు విద్య ఉపయోగపడుతుందని, సర్టిఫికెట్లు పొందడం కోసం కాదన్నారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్య తో పాటు నైపుణ్యాలను మీ గురువుల నుంచి పొంది సంపూర్ణ విజ్ఞానవంతులుగా తయారవ్వాలని విద్యార్థులకు హితబోధ చేశారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయభారతి ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ కె..లలితమాట్లాడుతూ,విశ్వవిద్యాలయంలోని వనరులను విద్యార్థుల ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థు శాస్త్రీయ నృత్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం

మదనపల్లె,, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ అందించే శాఖలు రెవిన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలని,వస్తువుల, సేవల వినియోగంపై జీఎస్టి వసూళ్లు పక్కాగా జరగాలని రిజిస్ట్రేషన్ కోసం ఆన్లైన్ స్లాట్ బుకింగ్ పై ప్రజల్లో అవగాహన పెంచాలని,నాటు సారా మరియు నకిలీ మద్యం జిల్లాలో అమ్మకుండా చర్యలు చేపట్టాలని,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్?లోని కాన్ఫరెన్స్ హాల్?లో జిల్లాలో రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించే ఎక్సైజ్,వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్,అటవీ శాఖ,పంచాయతీరాజ్,మునిసిపల్ శాఖ,రవాణా శాఖలకు ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖపై సమీక్షిస్తూ నాటుసారా మరియు నకిలీ మద్యం అమ్మకాలు జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. వీటి అమ్మకాలు జరగడం వల్ల రాష్ట్ర ఖజానాకు గండి పడడమే కాకుండా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని ఈ అంశంపై ఎలాంటి ఉపేక్ష ఉండరాదని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖపై సమీక్షిస్తూ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన ప్రతి బిల్లులో జిఎస్టి ఉండేలా చూడాలని ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖతో సమన్వయం చేసుకొని జీఎస్టీని రాష్ట్ర ఖజానాకు అందేలా చూడాలన్నారు. రవాణా శాఖపై సమీక్షిస్తూ ప్రజలు వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలుదారుల నుండి అధికారిక బిల్లుల కన్నా ఎక్కువ వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి త్రైమాసికానికి పన్నులు కట్టాల్సిన



వాణిజ్య వాహనాలపై తనిఖీలు నిర్వహించి పన్నుల ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మునిసిపల్ శాఖ, పంచాయతీలపై సమీక్షిస్తూ మునిసిపాలిటీలు, పంచాయతీలు సకా లంలో పన్నులు వసూలు చేయాలని,జిల్లాలోని లేఅవుట్లపై తనిఖీలు నిర్వహించి అనధికారిక లేఔట్లపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. జీఎస్టీ శాఖపై సమీక్షిస్తూ పన్ను ఎగవేతను అరికట్టేందుకు ప్రత్యేక ఇన్ఫోసిమెంట్ డ్రైవ్ నిర్వహించి,ఫేక్ బిల్లులు బోగస్ సంస్థలపై కఠిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. గత నాలుగు సంవత్సరాల జీఎస్టీ వసూళ్లపై సమీక్షించుకొని పెండింగ్ జీఎస్టీ బకాయాలను వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. మైనింగ్ శాఖపై సమీక్షిస్తూ జిల్లాలో నిరుపయోగంగా ఉన్న మైనింగ్ లీజులను వెంటనే పునరుద్ధరించి మైనింగ్ ప్రారంభించాలన్నారు. రిజిస్ట్రేషన్ శాఖపై సమీక్షిస్తూ అనధికారిక వ్యక్తులు ఎవరు రిజిస్ట్రేషన్ సంబంధించిన కార్యకలాపాలను చేపట్టకుండా అరికట్టాలని ఆదేశించారు ప్రజలకు రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ పై అవగాహన పెంచి ఆన్లైనులో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయాన్ని పెంచడం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

# డోర్ డెలివరీ బుకింగ్స్‌లో కడప జిల్లా ప్రథమ స్థానం

### ఆర్టీసి కార్గో ఘన విజయం - మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు

కడప మేజర్ న్యూస్ఆర్టీసీ సరుకు రవాణా విభాగం (కార్గో) ఆధ్వర్యంలో నిర్వహించిన మాసోత్సవాల సందర్భంగా కడప జిల్లా విశేష ప్రతిభ కనబరిచింది, 20.12.2025 నుండి 19.01.2026 వరకు నిర్వహించిన డోర్ డెలివరీ బుకింగ్స్?లో కడప జిల్లాకు కేటాయించిన లక్ష్యం 10,664 కాగా, లక్ష్యాన్ని మించి 17,626 డోర్ డెలివరీలు బుక్ చేయించి 166 శాతం ప్రగతితో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది, ఈ ఘనత సాధించిన సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి పి. గోపాల్ రెడ్డిని గౌరవ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు సమక్షంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రశంసా పత్రముతో సత్కరించారు, ఈ విజయానికి కృషి చేసిన అన్ని డిపోల మేనేజర్లు, కార్గో సిబ్బంది మరియు ఇతర సిబ్బందిని జిల్లా ప్రజా రవాణా అధికారి అభినందించారు, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా



సమన్వయంతో పనిచేసి కడప జిల్లా ఆర్టీసీ కార్గోను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు..